10-3-52
300296

THE ANDHRA PATRIKA - MADRAS.

అంధ్రగ్రంథమాల పుస్తకములు
పండితారాధ్య చరిత్ర—పా. సోమనాథుడు రూ—0—0
శ్రీ మహాబుద్ధి నిఘంటిత యోగశాస్త్రము } Old copy రూ—0—0
కా. సూర్యనారాయణయోగిని
గాంధిగారి చరిత్రకథ. 1-వ భాగము రూ—0—0
,, 2-వ భాగము రూ—0—0

ఆంధ్రపత్రిక 4

టామ్‌సాయర్ (పిల్లల నవల) 2—0—0
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో (మొదటి భాగం) 8—8—0
,, ,, (రెండవ భాగం) 8—8—0
ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.
(రైల్వే పార్శలుగా వంపవలసినచో దగ్గర రైల్వేస్టేషను తెలుపవలయును.)
మానేజరు, ఆంధ్రగ్రంథమాల.
7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 334 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 10-3-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

క్షామపీడితరాయలసీమలో ఆహారమంత్రిముస్తీపర్యటనప్రారంభం

విజయవాడలో మ్యూజియం

—(o)—

కేంద్రప్రభుత్వ సహాయం: అధికారిహామీ

విజయవాడ, మార్చి 8: రాష్ట్రప్రభుత్వం యిక్కడ ఆంధ్ర పురావస్తు కేంద్ర ప్రదర్శనశాలను స్థాపించేపక్షంలో, అవసరమైన అన్నిరకాల సహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ, భారత ప్రభుత్వపురావస్తుశాఖ, మ్యూజియంల సూపరింటెండెంటు కె. రాయ్‌గారు నేడిక్కడ అన్నారు.

రాయ్‌గారు నాగార్జునకొండ, అమరావతి శిల్పఖండాలను పరిశీలించిన మీదట. ఆంధ్రశిల్పకళా సంప్రదాయాలు అపూర్వాలనీ, జాతిశ్రేయస్సు దృష్ట్యా సంప్రదాయాలను పాటించి పోషించటం అవసరమనీ యీయన వుద్ఘాటించారు. ఆంధ్ర చరిత్రలోని ఆయా శకాలకు చెందిన నాగార్జునకొండ, అమరావతి శిల్పాలను తదనుగుణంగా అమర్చి, అక్కడి ప్రదర్శనశాలకు సంబంధించిన యితర అంశాలతో పాటు యీ శిల్పాల విశిష్టతను ప్రేక్షకులకు వివరించే విధంగా పుస్తకాలను (గైడ్స్) అచ్చు ఒత్తించే విషయాలలో యీయన కేంద్రప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేయనున్నట్లు తెలుస్తున్నది.

'రాష్ట్రేతర ముద్రాసీలమనే ఇక మేము భావిస్తాము'

వీడ్కోలుసభలో భవనగర్ మహారాజాఅభిభాషణ

మద్రాసు, మార్చి 9: "ప్రస్తుతం రాష్ట్రంలో ఒక విధమైన నిస్పృహ వ్యాపించి ఉన్నది. గతంలో మనంబాగా వ్యవహరించినామన్నా ముందు ఇంకా బాగా మన సంగతి చూచుకోగలమనీ, మన సంగతే గాక ఇతరుల సంగతి గూడా చూడగలమనీ భీమా నాకు ఉన్నది (హర్షం). అట్టి గట్టి విశ్వాసంతో నమ్మకంతో నేనూ, నాభార్య మీవద్ద సెలవు తీసుకొనుచున్నాము, ఇకనుంచి మేము రాష్ట్రేతరులైన 'మద్రాసీ'లుగా మసలోన్నతమూ, చరిత్రాత్మకమూ అయిన ఈ రాజ్య శ్రేయస్సును ఉపలక్షిస్తూ ఉంటాము." అని మద్రాసు గవర్నరు భావనగర మహారాజాగారు నిన్న సాయంత్రం రాజాజీ హాలులో జరిగిన సత్కారవిందు సందర్భాన చెప్పారు.

విందుకు వెయ్యిమందిపైగా ప్రముఖులు హాజరయ్యారు. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి, మంత్రులు, మాజీమంత్రులూ, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర కార్యదర్శులు, రెవెన్యూబోర్డుసభ్యులు, మద్రాసులోని విదేశ రాయబార కార్యాలయ ప్రతినిధులు, మేజర్ జనరల్ మొహిరె, పత్రికాధిపతులు, అనేక మంది స్త్రీలు హాజరయ్యారు. భారత ప్రభుత్వ ఆహారమంత్రి కె. ఎం. మున్షీగారు హాజరయ్యారు.

గవర్నరు దంపతులు పరివారలతో రాజాజీహాలుకు రావడంతోటే ముఖ్యమంత్రి వేదికవద్దకు గొనిపోయారు. ముఖ్యమంత్రి గవర్నరుగారికీ, వ్యవసాయమంత్రి ఎ. బి. షెట్టిగారిభార్య మహారాణీగారికి హారాలు సమర్పించారు.

ముఖ్యమంత్రి వీడ్కోలు ప్రసంగం (ఆంధ్రపత్రిక 9 వ తేదీ పత్రికలో నే ప్రకటించింది.) ముఖ్యమంత్రి ప్రసంగంచేసి భగవద్గీత చిత్రించిన పెట్టెను గవర్నరు దంపతులకు జ్ఞాపకచిహ్నంగా సమర్పించాక గవర్నరుగారు తమ సమాధానంలో ఇల్లా చెప్పారు:

"నన్నుగూర్చి నా భార్యనుగూర్చి మీరు చేసిన తెలిపిన ప్రశంస మీకు మా ఎడల మీకుగల ఆదరములను కనబరచేయుచున్నవి. ఇప్పుడు మీ రిచ్చిన ప్రేమ చిహ్నమును అస్తామరణముగా మేము భద్రపరచుకొందుము. గతములో మీరు మా ఎడ చూపిన ఆదరముకన్న ఈనాడు మీరు వెల్లడించిన ఆదరాభిమానమునకు మిక్కిలి కృతజ్ఞతను తెలుపుచున్నాము. మీ రిచ్చిన బహుమానమునకు మేము ముద్దులమైతిమి. నా భార్యనుగూర్చి మీరు తెలిపిన ఉదార వాక్యములకు నేను సంతోషించితిని. అయితే అందులో నాకు భాగములేదు. ఆ ప్రశంసకు ఆమె అర్హురాలు."

"దక్షిణదేశ ఔన్నత్యము తెలియవలసినంతగా ఉత్తరాదివారికి తెలియదు. దేశనాయకులు సంస్థానాధిపతి అయిన నన్ను ఇచ్చటికి పిలచిన ప్రస్తావన మీరు చేసియున్నారు. నాకు లభించిన ఈ అపూర్వ గౌరవమునకు నేను తగుదునా అని తొలుత కొంత జంకితిని. సంస్థానాధీశులు సామాన్యజనులతో కలసిమెలసి భారతమాత పుత్రులుగా సేవచేయవలసిన అవసరము అవకాశం ఇంతకన్నా గొప్పది మరొకసారి లభించదు. ముఖ్యమంత్రి అయిన మీకు, ప్రతిభాయుతులైన మీ పూర్వులకు, మీ సహచరులలో, రాజ్యశాఖాధిపతులకు, ఉద్యోగులకు ఇంతవరకు నాకు మీరిచ్చిన సహకారమునకు కృతజ్ఞుడను. మీరు అండగా సహకారము చేయనిచో నా విధిని మీ ప్రశంసకు పాత్రమైనటుల నిర్వర్తించి వాడనుగాను."

"నన్ను, నాభార్యను, మద్రాసీలుగా మీరు జమకట్టినందుకు ఎంతో ఆనందించాము. మా ఉద్యోగకాలము నందంతటా అటులనే మేము ఉభయులమూ భావించినాము."

విందు జరిగినతర్వాత ముఖ్యమంత్రి సహితంగా గవర్నరు దంపతులు వచ్చిన అతిథులందరి దగ్గరకు వెళ్ళి ఒక్కొక్కరి నేపలకరించి వీడ్కోలు గైకొనిరి. ప్రతికా ప్రతినిధులలో ఒకరు గవర్నరుగారి అధికారకాలమున పత్రికలకు ఇచ్చిన సహకారాన్ని ప్రస్తుతించారు. దానికంతకు ముఖ్యమంత్రే కారణమని గవర్నరుగారు వారిని చూపించారు. నూర్చి 12 ఉదయం గవర్నరుగారు పదవిని విరమించి లెంగుటూరు వెడుతున్నారు.

జనగణమన గీతంతో సభ ముగిసినది.

గవర్నరుకు గుజరాతీ మండల్ వీడ్కోలు

మదరాసు, మార్చి 9: మదరాసు గవర్నరుగా పదవీ విరమణం చేస్తున్న శ్రీ భావనగర్ మహారాజా మహారాణీల గౌరవార్థం ఇవ్వాళ ఉదయం రాజాజీహాలు ప్రాంగణంలో గుజరాతీ మండల్ ఆల్పాహారవిందు చేశారు. విందుకు నగరంలోని ప్రముఖ గుజరాతీ వర్తకులు, గుజరాతీ స్త్రీలు పలు

(4-వ పేజీ చూడుడు)

సత్వరసహాయానికైప్రజాప్రతినిధులమొర

చంద్రగిరి పుత్తూరుతాలూకాలలో మొదటిరోజు పరిశీలన: విజ్ఞప్తులు

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

రేణిగుంట, మార్చి 9: రాయలసీమలో యేర్పడిన దారుణ క్షామపరిస్థితులను స్వయంగా తెలుసుకొనేనిమిత్తం భారతప్రభుత్వ ఆహారశాఖామంత్రి కె. ఎం. మున్షిగారు గతరాత్రి మద్రాసునుండి మెయిలులో రేణిగుంటవచ్చి, ఈ వేళ చిత్తూరుజిల్లాలో పర్యటన ప్రారంభించారు. ఉదయం, రేణిగుంట సమీపమున చంద్రగిరి, పుత్తూరు తాలూకాలకు చెందిన కొన్నిగ్రామాలకు వెళ్ళి చూచారు.

చిత్తూరుజిల్లా కలెక్టరు సి. రామచంద్రన్, జిల్లాపోలీసు సూపరింటెండెంటు టి. వి. ఆళ్వారునాయుడు, కె. వరదాచారి ఎం. ఎల్, ఎ. కె. ఆదికేశవులునాయుడు ఎం, ఎల్. ఎ. జిల్లాబోర్డు అధ్యక్షుడు వెంగలాయనాయుడు, యింకా అనేకమంది అధికార, అనధికారప్రముఖులు, మున్షీగారివెంట, క్షామప్రాంతాల సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. మద్రాసురాష్ట్ర ఆహారశాఖామంత్రి కె. యల్. పి. రోష్ విక్టోరియా, రెవెన్యూమంత్రి హెచ్. సీతారామరెడ్డిగారు, కేంద్ర ఆహారశాఖామంత్రి వనగమిస్తూ, క్షామ పరిస్థితులను ఆయనకు వివరపరుస్తున్నారు.

చిత్తూరు నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు ఎన్నికైనట్టి. యస్. విశ్వనాథరెడ్డి (మదనపల్లి) జిల్లాకౌన్సిల్ అధ్యక్షుడు ఆర్. వరసింహారెడ్డిగారలు చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో పరిస్థితులను వివరిస్తూ సత్వరసహాయాన్ని అర్థిస్తూ, మున్షీగారికి ఒకవిజ్ఞాపనసమర్పించారు.

ఆ విజ్ఞాపనలో యిలా ఉన్నది.

"ఈ నాలుగు జిల్లాలలోని 45 లక్షల జనాభా, 1947 లగాయితూ వరుసగా యేయేటి కాయేడు వర్షాలు లేనందున, మహాఘోరమైన కరవుకు గురియౌతున్నారు. ఇంతటి దారుణమైన వర్షాభావం మున్నెన్నడు కనినీ యెరుగము. ప్రజలకు, పశుగణానికి, త్రాగటకు నీరు గూడా దుర్లభమైంది. పల్లెపట్టుల ప్రజలకు జీవనాధారమైన మెట్ట పంటలు పండకపోవడంచేతి, అనేకలక్షలమంది రోజు కనీసం 1 పూటకైనా తిండిలేక ఆకటిచిచ్చుకు ఆహుతి కావలసిన స్థితి యేర్పడింది. అనేక వేలమందికి యేదోవిధంగా పొట్ట పోసుకోవడానికి, పని అన్వేషిస్తూ ఇళ్లు వాకిళ్లూ, గొడ్డుగోదా వదలి వలసపోతున్నారు. అనేకమంది ఆనారోగ్యకరమైన, చెట్లఆకులు, వేళ్లు మొదలైనవాటినితిని ప్రాణాలు నిలుపుకోవాలన్న ఆదుర్దాకొద్దీ, తినడంచేత, కలరా మొదలైన అంటువ్యాధులు అంకురించాయి. వ్యాధిని నిరోధించగల శరీరదార్ఢ్యం ఉడిగిపోతుండడం చేత ఇవి కార్చిచ్చుల్లా, అన్నిప్రాంతాలకు ప్రాకి ప్రమాదంగూడా పొడగట్టుతుంది.

మేతకరవువల్ల పశుసంపద, కరవేగంతో వశించిపోతోంది. ఆవులను, పశువులను [illegible] అమ్మివేస్తున్నారు. ఊటకాల్వలు బావులు సైతం ఎండిపోయాయి. అనేక వందల ఎకరాల వారింజతోటలు ఎండిపోయాయి. మామిడి, కొబ్బరితోటలకు గూడా యీదుర్దశ తప్పలేదు. వ్యవసాయ కూలీలు, బీదరైతులు, వృత్తిపనివాళ్లు, అందరికంటే మరీ విపరీతంగా దెబ్బతిన్నారు. 1943 లో బెంగాలు క్షామమును మందు యెలాంటి విషమ పరిస్థితులు సంభవించాయో ఆ పరిస్థితులన్నీ నేడు రాయలసీమలో ప్రత్యక్షంగా కన్పిస్తున్నాయి. పరిస్థితులు రోజురోజూ ఉపద్రవకరంగా పరిణమిస్తున్నాయి.

ప్రభుత్వం క్షామనివారణకు వీలైనన్ని కార్యక్రమాలను ప్రజలు సంస్థల సహకారంతో ఆరంభించకపోతే ఎక్కడికక్కడ ఆకలు రాలినట్లు మనుష్యులు ఆకలికి ఆగలేక రాలిపోవటం తప్పదు. కేంద్రప్రభుత్వ సహాయంకూడా లభ్యమైతేనే కాని రాష్ట్ర ప్రభుత్వమైనా యీ క్షామాన్ని తొలగించలేని పరిస్థితి ఏర్పడింది. ఆ కారణంచేత మద్రాసు ప్రభుత్వంవారు క్షామనివారణకుగాను తలపెట్టిన రకోట్లు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి. కేంద్ర ప్రభుత్వం ఈ గడ్డుపుష్కలను గడిచేందుకు కావలసిన ఆర్థికసహాయం చేయుటయే కాక, క్షామపీడిత ప్రాంతాలకు యిచ్చే ఆహారధాన్యాలకు కట్టిడీలు యిస్తటం కూడా అవసరం. జీవనభృతికి, పశుగ్రాసానికీ, బావులత్రవ్వడానికీ ఋణాలు మంజూరు చేయాలి. ఈ ఋణాలకుగాను విరివిగా మొత్తాలు మంజూరుచేసి వాటిని త్వరత్వరగా క్షామబాధితులకు అందచేసే కట్టుదిట్టంజేయాలి. క్షామప్రాంతంలో అంతటా కరువుపనులు ప్రారంభించాలి. కరువుపనులలో నిమగ్నులయ్యే కూలీలకు కనీసవేతనాలు నిర్ణయించాలి. వీలైనప్రతిచోటా ప్రభుత్వం తానే యీ పనులు చేయించాలి; ఎక్కడెక్కడైతే కంట్రాక్టర్లద్వారా పనులు జరుపుతారో అక్కడ ప్రతిచోటా కూలీలకు కనీస వేతనాలు ముట్టేటట్లు చూడాలి. ప్రతి రెవెన్యూ గ్రామంలోనూ చౌక ధాన్యం డిపోలు, గంజిపోసే కేంద్రాలు స్థాపించాలి. చౌక ధాన్యం డిపోలలో యిచ్చే ఆహారధాన్యాలు నాణ్యత, పరిమాణం అన్నిచోట్ల ఒకేలాగు వుండేలా చూడాలి.

పశుగ్రాసాన్ని యితర ప్రాంతాల నుంచి దిగుమతి చేయించి, చలులు తిగ్గించి అప్పు పద్ధతిపై రైతులకు అమ్మాలి. సర్కారు జిల్లాలలోనూ యితరత్రాను విరాళంగా వచ్చిన ధాన్యాన్ని పశుగ్రాసాన్నిత్వరితగతిని వుచితంగా యీ ప్రాంతాలకు రవాణా చేయించాలి.

ఈ ప్రాంతాలలో అంటు వ్యాధులు వ్యాపించకుండా చేసేందుకు వైద్యాధికారులు వైద్యబృందాలను ఇక్కడకు సత్వరమే పంపించాలి. భూమి అట్టడుగుభాగంలో వుండే జలమును పైకి తెచ్చి వినియోగించేందుకుగాను ఎలెక్ట్రిక్ పవర్‌తో భూమిలో రంధ్రం త్రవ్వే యంత్రాలు సరఫరా చేయాలి.

క్షామపీడిత తొలగవర్యంతం ప్రభుత్వానికి రైతులు యీయ తేలిన చిన్న చిన్న అప్పుల వసూళ్లు వాయిదా వేయాలి. క్షామనివారణ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు ప్రతి తాలూకాలోనూ నియమింపబడిన కలప్రత్యేకసిబ్బంది వినియోగార్థం వైద్యశాఖ నుంచి లీవుకార్లు తెప్పించి ప్రతి తాలూకాకు కనీసం రెండు చొప్పున జీపుకారులు కేటాయించాలి.

ఢిల్లీ రాష్ట్రమంత్రివర్గం

న్యూఢిల్లీ, మార్చి 9: ఢిల్లీ రాష్ట్ర శాసనసభలోని కాంగ్రెసుపక్ష నాయకుడు చౌదరీ బ్రహ్మప్రకాశ్ గత రాత్రి తన మంత్రివర్గ సభ్యులపేర్లు బాలీతాను సీఫ్ కమిషనర్‌కు అందచేశారు. డాక్టర్ సుశీలానాయర్, షఫీఉల్ రహమాన్ కిద్వాయిగార్లు పేర్లు ఈ జాబితాలో వున్నాయి. ఈ రాష్ట్రానికి ఈ ముగ్గురే మంత్రులు.

రాయలసీమసహాయానికి 25 వేలు

—(o)—

ప్రత్యేక నిధినుంచి నెహ్రూ విరాళం

న్యూఢిల్లీ, మార్చి 8: దత్తమండలాలలో కరువు నివారణకుగాను ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ తనను పేరిట జాతీయ క్షామసహాయ నిధిలోనుంచి 25 వేల రూ. విరాళం ఇచ్చారు. పండిట్ నెహ్రూ ఈ డబ్బును శ్రీమతి దుర్గాబాయ్‌గారికి అప్పగించి చేశారు.

దత్తమండలాలలో పర్యటన నిమిత్తం శ్రీమతి దుర్గాబాయ్‌గారు ఢిల్లీనుంచి రేపు బయలుదేరుతారు.

స్పెక్యులేటర్లదురాశేఆర్థిక విపరీతస్థితికి కారణం

రెండువారాలలో ధరలతగ్గుదల పర్యవసానం?

బొంబాయి, మార్చి 8: దేశంలో చిల్లర వ్యాపారం ధరలు అంతటా తగ్గిపోతూ, ప్రజలకు, ఈ అధిక వ్యయ జీవితం తొలగిపోతుందన్న ఊరటను కల్గిస్తున్నాయి.

వస్తువుల ధరలు, బంగారం, వెండి ధరలు ఈ విధంగా పడటం చూస్తే ప్రభుత్వంవారు అనుసరిస్తున్న ద్రవ్యోల్బణ నిరోధ విధానం జయప్రదం అవుతున్నట్లు భావించవలసి వస్తున్నది. అయితే, త్వరగా ధనవంతులమైపోదామని ఊహించి వ్యాపారాల్లోకిదిగే, స్పెక్యులేటర్లు తొందరపడక పోతే, ఇంకా కొన్ని నెలలకుగాని, ఈ విధానంయొక్క ఫలితాలు యీ విధంగా కన్పించివుండేవికావని అభిజ్ఞులు భావిస్తున్నారు. ఏమైనా ఒక 15 రోజుల్లో యీ ధరలు తగ్గడంయొక్క ఫలితాలు ఎమిటో స్పష్టంగా తెలుస్తాయని వీరు అంటున్నారు.

బొంబాయిలోను కలకత్తాలోను వెండిబంగారం బజార్లు మూయబడినాయి. మద్రాసులో వ్యాపారం మందగొడిగా సాగుతూ, బంగారం 92½ రూపాయలు, వెండి 108½ పలుకుతున్నది. కలకత్తాలో వాటాల వ్యాపారాన్ని గురువారంనాడు ఆపివెయ్యాలని ఆ వ్యాపారం అసోషియేషన్‌వారు నిశ్చయించారు. మద్రాసులో వాటా వ్యాపారం ఆపివేసారు. బొంబాయి నేడు అన్ని బజార్లు మునిసిపల్ ఎన్నికలు కారణంగా మూసివున్నాయి.

దక్షిణ భారతంలో ప్రసిద్ధ ప్రత్తి వ్యాపార కేంద్రం నిజామాబాదులో ప్రత్తి వ్యాపారం జరగడంలేదు. షోలాపూర్‌లో ఆరు నూనెమిల్లులు మూసివేసారు. ఇక్కడ బెల్లంధర కంట్రోలు ధరకన్నా 60% తగ్గిపోయివుంది. బొంబాయిలో పంచదార, వనస్పతి, కొబ్బరినూనె, వేరుశనగ నూనె వీటి ధరలు బాగా తగ్గిపోయినాయి.

బొంబాయి మార్కెట్టు

బొంబాయి దాదాపు అన్నిరకాల మార్కెట్లు ఈ ధరల తగ్గుదలవల్ల స్తంభించి పోవడమే గాక, కొత్త మార్కెట్లు గూడా స్తంభిస్తున్నాయి. ఇంకా వజ్రాలు, ప్రత్తి ఏదోగావున్నాయనుకుంటే, వాటి ధరలు గూడా ఇప్పుడు పడిపోతున్నాయి. వజ్రాల ధరలు దాదాపు 40% పడిపోయినాయి. ప్రత్తి ధరలుగూడా మామూలు ధరలకన్నా 200 రూపాయలు తగ్గిపోయినాయి. బొంబాయి కలకత్తాల మధ్య జరిగినవర్తకాలల్లోను జరిగిన స్పెక్యులేషన్ వ్యాపారంలో వర్తకులుకొన్ని లక్షల రూపాయలు నష్టపడిపోయినట్లు తెలుస్తున్నది. బొంబాయి బులియన్ అసోసియేషన్‌వారు వెండి, బంగారం వాయిదా వ్యాపారం ధరలను నిర్ణయించి, ప్రభుత్వం వారియొక్క ఆమోదాన్ని పొందారు. ఈ నిర్ణయాల ప్రకారం వెండి ఫాల్గుణం బట్వాడా 179 రూపాయలు, చైత్రంబట్వాడా 180 రూపాయలు; బంగారం ఫాల్గుణం బట్వాడా 97 రూపాయలు; చైత్రం బట్వాడా 97½ రూపాయలు, ఇక నూనెలు, నేయి, పంచదార, బెల్లం వీటిధరలు బాగా పడిపోయినాయి. పంచదార ఈమూడు సంవత్సరాల్లో ఎప్పుడు దొరకనంత చౌకగా బజారులో ఎక్కడపడితే అక్కడ దొరుకుతున్నది. బట్టలవ్యాపారంలో నేగాట్లు కనిపించక మందగొడిగా మూలుగుతున్నది.

కలకత్తా మార్కెట్టు

కలకత్తాలో నగలవర్తకులు ఎవ్వరూ కొట్లు తెరిచినజాడ కన్పించదు. తక్కిన అన్ని వస్తువుల ధరలు పడిపోయినట్లే జనపనార, కాస్టిక్, ధరలుగూడా పడిపోయినాయి. ఇండియా నార, పోస్టిస్తువార్లు గూడా మూములు రేటు [illegible] తక్కువ [illegible]

అహమ్మదాబాదు

[illegible] వ్యాపారం బాగా [illegible] పొడుగుదారం ప్రతిధర నేటి కన్నా 40 నుండి 100 వరకూ తగ్గిపోయింది. [illegible] ప్రత్తిని అడిగేవారే కన్పించడం అరుదనికి కారణం విదేశాలు ఎక్కువగా ప్రత్తిని తెప్పించి వుంటమేనని భావించబడుతున్నది.

షోలాపూరు

వేరుశనగ, ఇంకా ఇతర నూనె గింజల టోకువ్యాపారం జరగడంలేదు. షోలాపూరు, అచుట్టు ప్రక్కలవున్న నూనె మిల్లులన్నీ మూయబడివున్నాయి. మిల్లుల్లో పనుకు చాలావుందిగాని కొనేవాడే కన్పించడంలేదు. ఎంతకు అడిగితే, అంతకే ఇస్తామంటున్నా, కొనేవాళ్లు ఇంకా ధరలు తగ్గుతాయేమో చూద్దాం అని

(4-వ పేజీ చూడుడు)

ప్రతికూలపక్షంవారికి మధ్యప్రదేశ్ ప్రధాని విజ్ఞప్తి

నాగపూర్, మార్చి 8: మధ్యప్రదేశ్ శాసనసభవారు నేడు అత్యంతాధిక సంఖ్యాకబలంతో గవర్నరు 6-వ తేదీన చేసిన ఉపన్యాసానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించారు. తీర్మానంపై జరిగిన చర్చలో ప్రజాపార్టీకి చెందిన 10 మందితోసహా మొత్తం 18 మంది సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పండిట్ రవిశంకర్ శుక్లాచర్చకు సమాధానమిస్తూ, వచ్చేనెల ఎండ్లలో రాష్ట్రప్రజా క్షేమాభివృద్ధికి పాటు పడడంలో ప్రభుత్వంతో సహకరిస్తామని ప్రతికూలపక్షంవారు అన్నందుకు ఆహ్లాదం తెలిపారు. వారు చేసే సూచనలను తామూహూడా అత్యంత శ్రద్ధాశక్తులతో పరిశీలించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ప్రయోజనార్థం అందరం కలిసి మెలిసి పని చేద్దామన్నారు. ఎన్నికల నిర్వహణగురించి పరిశీలించాలనే సూచనపై, లోటుపాట్లు ఎక్కడ జరిగాయో ఇదమిద్ధమైన సందర్భాలు తెలియనప్పుడు ఆ పనికి పూనుకోవడంవల్ల ప్రయోజనం ఉండదన్నారు. ఎన్నికలు అయిపోయాయి. కనక ఆ పోరాట సంరంభాన్ని మరచిపోయి, అందరూ సోదరభావంతో కలిసి కృషి చేయాలన్నారు.

దర్బా, దర్బారులతోకూడిన గవర్నరు పదవిని యీ రాష్ట్రంలో తొలగించాలని పీపుల్స్ పార్టీ సభ్యుడు ఎం. ఆర్ ఆవారీ ఒక సవరణ ప్రతిపాదించవలసినగా, అది తీర్మానరూపంలో వున్నందున స్పీకరు పండిట్ కుంజీలాల్ దుబే దానిని సవరణలలో చేర్చలేదు.

ఒరిస్సా పరిపాలన

ప్రతికూలపక్షం ఆరోపణకు ముఖ్యమంత్రి సమాధానం

భువనేశ్వరం, మార్చి 8: ఒరిస్సా శాసనసభ నేడు, గవర్నరు నిన్న చేసిన ఉపన్యాసానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించారు. ఈ తీర్మానానికి ప్రతికూలపక్షం ప్రతిపాదించిన 17 సవరణలను సభవారు నిరాకరించారు. మరి రెండు సవరణలు తర్వాతంతరం ఉపసంహృతాలైనాయి.

ప్రతికూలవాదం ప్రారంభించిన గణతంత్రపరిషత్ నాయకుడు ప్రభుత్వం ఇంకా పోలీసుపాలనే జరుపుతున్నదనీ, ప్రజా క్షేమపాలకశాసనీ అన్నారు.

ముఖ్యమంత్రి నవకృష్ణ చౌదరీ చర్చకుజవాబిస్తూ యీ రాష్ట్రంలో ప్రివింటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం నిర్బంధంలో ఒక్కరైనా లేరనీ, ఇది 'పోలీసు పాలన' ఎల్లా అవుతుందనీ అన్నారు. అంతకుముందు ప్రశ్నోత్తర సమయంలో, ఒకప్రశ్నకు ప్రత్యుత్తరంగా భారతప్రభుత్వం హీరాకుడ్ డామ్ నిర్మాణ పరిశీలనకు ఒక కమిటీని ఏర్పాటుచేశారని ముఖ్యమంత్రి తెలిపారు.

'విద్రోహ చర్యలు విరమించండి'

అజ్ఞాతవాసులకు అస్సాం ముఖ్యమంత్రి విజ్ఞప్తి

షిల్లాంగ్, మార్చి 8: విద్రోహ చర్యలు విరమించి చట్టబద్ధపద్ధతులు అవలంబించవలెనని అజ్ఞాత వాసం చేస్తున్న రాజకీయ కార్యకర్తలకు అస్సాం ముఖ్యమంత్రి విష్ణురామ్ మేధి నేడొక విజ్ఞప్తిచేశారు. గవర్నరు ఉపన్యాసానికి ధన్యవాదాలు సమర్పించే తీర్మానంపై చర్చనుముగించే సందర్భంలో వారు యీ విజ్ఞప్తిచేశారు. ఎన్నికలలో 'ఫలానావాళ్ల ఈ పొరపాటు జరిగిందని' నిర్ధారణగా బయటపడితే, ప్రతికూలపక్షం కోరిన ప్రకారం పరిశీలనసంఘ మేర్పాటు చేస్తామన్నారు.

ట్యూనీసియా పోరాటం

ట్యూనిస్, మార్చి 8: ట్యూనీసియా ఆగ్నేయభాగంలోని స్ఫాక్స్‌లో నేడు జాతీయ వాదులు రెండుసార్లు ప్రదర్శనాలు జరిపారు. జాతీయపక్ష నాయకుడు డాక్టర్ హబీబ్ బోర్ ఉయ్‌బా పేరుతో జయజయధ్వానాలు చేస్తూ వారు యూరోపియన్లు నివసించే ప్రాంతానికి వెళ్ళారు. పోలీసులు గాలిలోకి తుపాకులుపేల్చి, మొత్తం 39 మందిని అరెస్టు చేశారు.

మలయా గెరిల్లాలు

కౌలాలంపూర్, మార్చి 8: గెరిల్లాలు గతరాత్రి ఒక గుర్తుండెలిని పట్టాలు తెప్పించి పడగొట్టినందున ఇక్కడికి ఉత్తరమలయాకూ రాకపోకలు నిలిచిపోయాయి.

సత్వరసహాయానికైప్రజాప్రతినిధులమొర

చంద్రగిరి పుత్తూరుతాలూకాలలో మొదటిరోజు పరిశీలన: విజ్ఞప్తులు

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

రేణిగుంట, మార్చి 9: రాయలసీమలో యేర్పడిన దారుణ క్షామపరిస్థితులను స్వయంగా తెలుసుకొనేనిమిత్తం భారతప్రభుత్వ ఆహారశాఖామంత్రి కె. ఎం. మున్షిగారు గతరాత్రి మద్రాసునుండి మెయిలులో రేణిగుంటవచ్చి, ఈ వేళ చిత్తూరుజిల్లాలో పర్యటన ప్రారంభించారు. ఉదయం, రేణిగుంట సమీపమున చంద్రగిరి, పుత్తూరు తాలూకాలకు చెందిన కొన్నిగ్రామాలకు వెళ్ళి చూచారు.

చిత్తూరుజిల్లా కలెక్టరు సి. రామచంద్రన్, జిల్లాపోలీసు సూపరింటెండెంటు టి. వి. ఆళ్వారునాయుడు, కె. వరదాచారి ఎం. ఎల్, ఎ. కె. ఆదికేశవులునాయుడు ఎం, ఎల్. ఎ. జిల్లాబోర్డు అధ్యక్షుడు వెంగలాయనాయుడు, యింకా అనేకమంది అధికార, అనధికారప్రముఖులు, మున్షీగారివెంట, క్షామప్రాంతాల సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. మద్రాసురాష్ట్ర ఆహారశాఖామంత్రి కె. యల్. పి. రోష్ విక్టోరియా, రెవెన్యూమంత్రి హెచ్. సీతారామరెడ్డిగారు, కేంద్ర ఆహారశాఖామంత్రి వనగమిస్తూ, క్షామ పరిస్థితులను ఆయనకు వివరపరుస్తున్నారు.

చిత్తూరు నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు ఎన్నికైనట్టి. యస్. విశ్వనాథరెడ్డి (మదనపల్లి) జిల్లాకౌన్సిల్ అధ్యక్షుడు ఆర్. వరసింహారెడ్డిగారలు చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో పరిస్థితులను వివరిస్తూ సత్వరసహాయాన్ని అర్థిస్తూ, మున్షీగారికి ఒకవిజ్ఞాపనసమర్పించారు.

ఆ విజ్ఞాపనలో యిలా ఉన్నది.

"ఈ నాలుగు జిల్లాలలోని 45 లక్షల జనాభా, 1947 లగాయితూ వరుసగా యేయేటి కాయేడు వర్షాలు లేనందున, మహాఘోరమైన కరవుకు గురియౌతున్నారు. ఇంతటి దారుణమైన వర్షాభావం మున్నెన్నడు కనినీ యెరుగము. ప్రజలకు, పశుగణానికి, త్రాగటకు నీరు గూడా దుర్లభమైంది. పల్లెపట్టుల ప్రజలకు జీవనాధారమైన మెట్ట పంటలు పండకపోవడంచేతి, అనేకలక్షలమంది రోజు కనీసం 1 పూటకైనా తిండిలేక ఆకటిచిచ్చుకు ఆహుతి కావలసిన స్థితి యేర్పడింది. అనేక వేలమందికి యేదోవిధంగా పొట్ట పోసుకోవడానికి, పని అన్వేషిస్తూ ఇళ్లు వాకిళ్లూ, గొడ్డుగోదా వదలి వలసపోతున్నారు. అనేకమంది ఆనారోగ్యకరమైన, చెట్లఆకులు, వేళ్లు మొదలైనవాటినితిని ప్రాణాలు నిలుపుకోవాలన్న ఆదుర్దాకొద్దీ, తినడంచేత, కలరా మొదలైన అంటువ్యాధులు అంకురించాయి. వ్యాధిని నిరోధించగల శరీరదార్ఢ్యం ఉడిగిపోతుండడం చేత ఇవి కార్చిచ్చుల్లా, అన్నిప్రాంతాలకు ప్రాకి ప్రమాదంగూడా పొడగట్టుతుంది.

మేతకరవువల్ల పశుసంపద, కరవేగంతో వశించిపోతోంది. ఆవులను, పశువులను [illegible] అమ్మివేస్తున్నారు. ఊటకాల్వలు బావులు సైతం ఎండిపోయాయి. అనేక వందల ఎకరాల వారింజతోటలు ఎండిపోయాయి. మామిడి, కొబ్బరితోటలకు గూడా యీదుర్దశ తప్పలేదు. వ్యవసాయ కూలీలు, బీదరైతులు, వృత్తిపనివాళ్లు, అందరికంటే మరీ విపరీతంగా దెబ్బతిన్నారు. 1943 లో బెంగాలు క్షామమును మందు యెలాంటి విషమ పరిస్థితులు సంభవించాయో ఆ పరిస్థితులన్నీ నేడు రాయలసీమలో ప్రత్యక్షంగా కన్పిస్తున్నాయి. పరిస్థితులు రోజురోజూ ఉపద్రవకరంగా పరిణమిస్తున్నాయి.

ప్రభుత్వం క్షామనివారణకు

విద్యాలయాల వార్షికోత్సవాలు

మహారాజాకళాశాల విజయనగరం

మహారాజాకళాశాల (విజయనగరం) వార్షికోత్సవం, పూర్వవిద్యార్థిసంఘ వార్షికోత్సవం యీ 1, 2 లలో జరిగాయి. మొదటిరోజు సభకు ఎస్. వి. రామదాసుపంతులుగారు అధ్యక్షత వహించారు. అంగర సోమేశ్వరరావుగారు వుపన్యసించారు. రెండవరోజు సభకు డా॥ వి. రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ప్రొఫెసరు గంటి జోగిసోమయాజులుగారు వుపన్యసించారు. కొన్ని నాటకాలు, నాటకాలు ప్రదర్శించబడ్డాయి.

రెండవరోజు ఉదయం పూర్వవిద్యార్థి సంఘ సర్వసభ్య సమావేశం సంఘాధ్యక్షులు డా॥ టి. వి. సంజీవరావుగారి అధ్యక్షతను జరిగింది. మరి ఒక సంవత్సరంపాటు పాలకార్యవర్గమే వుండుటకు అందరూ అంగీకరించగా ఎన్నికలు జరుపలేదు. మహారాజాకళాశాల పురోభివృద్ధికి పాటుపడుటయే ప్రధానాశయంగా పెట్టుకున్న ఈ కళాశాల దినోత్సవ సంఘం తిరిపున ఒకర్ని ప్రస్తుత కళాశాలపాలకవర్గంలోకి తీసుకోవలసినదిగా మహారాజావార్ని కోరుతూ ఒక తీర్మానం చేయబడింది. ఈ సంఘ అధ్యక్షుడు కళాశాల పాలకవర్గంలో "ఎక్సు ఆఫీషియో" సభ్యుడుగా వుండుటకు సభ్యులంతా ఏకగ్రీవాభిప్రాయాన్ని వెలిబుచ్చారు. (స్వ. వి.)

స్థాపకదినోత్సవంగాడు డాక్టర్ ఎ. ఎల్. నారాయణగారి అధ్యక్షతను విద్యార్థి సంఘ వార్షికోత్సవం జరిగింది. ప్రొఫెసర్ విశ్వా అప్పారావుగారు ప్రసంగించారు.

నర్సారావుపేట కాలేజి

స్థానిక శ్రీ సుబ్బరాయ, అండ్ నారాయణ కాలేజి వార్షికోత్సవం ఇటీవల గుంటూరుజిల్లా కలెక్టరు పి. పి. ఐ. వైద్యనాథన్‌గారి అధ్యక్షతను జరిగింది. ఎ. హరిహరశాస్త్రి, కె. కోటిరెడ్డి మొదలగు విద్యార్థులు సంగీతం పాడారు. ప్రిన్సిపాలు ఇల్లింద్ర రంగనాయకులుగారు నివేదిక సమర్పించారు. చీరాల కాలేజి ప్రిన్సిపాలు డా. పోతుమర్రి రామారావు, స్థానిక హైస్కూలు హెడ్ మాస్టరు నాయని సుబ్బారావునాయుడుగార్లు వుపన్యసించారు. రాత్రి విద్యార్థులు, నాటికలు ప్రదర్శించారు. జమీందారు తిమ్మల రాజుగోటయ్య చౌదరిగారు, డా. ఎ. ఎల్. నరసింహం, మునిసిపల్ కమిషనరు తుర్గుంటి రామవాధానులు కాలేజికి కీర్తిని బహూకరించారు.

[illegible] వేంకటబాలకార్యవాదులతో కార్యక్రమం [illegible]

శ్రీకాకుళం

స్థానిక ప్రభుత్వ కాలేజి ఆవరణలో ప్రభుత్వ బాలికోన్నతి పాఠశాల ప్రథమ వార్షికోత్సవం యిటీవల జిల్లా కలెక్టరు ఎన్. భగవాన్‌దాస్‌గారి అధ్యక్షతను జరిగింది. కలెక్టరు పతి ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. పోలవరపు బాబూరావుగారు రచించిన నెహ్రూ రూపచిత్రాన్ని కలెక్టరు ఆవిష్కరించారు. విద్యార్థినులు నాటికలను ప్రదర్శించారు.

బోర్డుస్కూలు, పెడన

పెడనలోని బోర్డు హిందూబాలుర పాఠశాలకు శ్రద్ధతో హాజరై చదువుకొనే విద్యార్థులకు బహుమానం ఇచ్చేందుకు యిటీవల సీనియర్ డిప్యూటీయిన్‌స్పెక్టరు పి పాశ్రీరాంగారి అధ్యక్షతను సభ జరిగింది. విద్యలోనూ పారిశ్రామికంగానూ అభివృద్ధి పడుతున్న యీ పూరిలోని బాలురు నూటికి 75 రోజులు పాఠశాలకు రావటమూ, నూలు వడకటంలో ప్రత్యేకకృషి చేయటము ప్రశంసనీయమని శ్రీరాంగారు అన్నారు.

జగ్గయ్యపేట హైస్కూలు

జగ్గయ్యపేట హైస్కూలులో గత 24, 25, 26 లలో ఆటలపోటీలు జరిగాయి. 26 న ముత్యాల, మునగాల ఎస్టేటు మేనేజరు ఎన్. రాఘవరావుగారి అధ్యక్షతను జరిగినసభలో పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. స్పోర్టు టైటిల్ పోటీ ఫారం విద్యార్థి సి. హెచ్. గోపాలస్వామికి యీయబడింది. నిరుడు ఉభయ పరీక్షలలో నయ్యీ మార్కులు వచ్చినవారికి కూడా బహుమతులు యిచ్చారు.

సెంట్ పాల్స్ హైస్కూలు, ఫిరంగిపురం

ఫిరంగిపురంలోని సెంట్ పాల్స్ హైస్కూలు వార్షికోత్సవం యిటీవల శ్రీయుత తిమ్మకోటమ్మరెడ్డి (ఎం. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగింది. హెడ్ మాస్టరు టి. థియడోర్ గారు స్కూలు నివేదిక సమర్పించారు. ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. కొన్ని నాటికలు ప్రదర్శించబడ్డాయి.

అమరావతి

శ్రీ రామకృష్ణ హిందూహైస్కూలు "పదవ వార్షికోత్సవము" ఈ 1, 2 లలో కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులవారు ప్రస్తుత విద్యావిధానమును గురించి నిశితముగా విమర్శించారు. భారతజాతి పురోభివృద్ధికి నేటి విద్యావిధానము తగదనీ, జాతీయ చరిత్ర బోధన విద్యార్థులు వివేచనాశక్తిని క్రుంగదీస్తుందనీ సమగ్ర మాతృభాషా పరిజ్ఞానమవసరమనీ చెప్పారు. అనంతరము సాహితీరంగములోను, క్రీడారంగములోను గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి. ఒకటవ తేదీ రాత్రి విద్యార్థులు ఆంధ్ర, ఆంగ్ల, హిందీభాషలలో నాటికలు ప్రదర్శించారు. రెండవ తేదీ రాత్రి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి "బొబ్బిలి యుద్ధము" ను సంపూర్ణముగా ప్రదర్శించారు.

గద్వాల

ప్రభుత్వోన్నతి పాఠశాల వార్షికోత్సవం యిటీవల పాగా పుల్లారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ప్రజావాణి పత్రికాసంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డిగారు వుపన్యసించారు. మిగిలిన ఆటపాటలతోపాటు అల్లకము, ముగ్గులు వేయటంలోకూడా పోటీలు జరిపారు. విద్యార్థియూనియన్ కార్యదర్శి పండితిరావ్ నివేదిక సమర్పించారు. రాత్రి కొన్ని నాటికలు ప్రదర్శించారు. జమీందారు తిమ్మల రాజుగోటయ్య చౌదరిగారు, డా. ఎ. ఎల్. నరసింహం, మునిసిపల్ కమిషనరు తుర్గుంటి రామవాధానులు కాలేజికి కీర్తిని బహూకరించారు.

[illegible] వేంకటబాలకార్యవాదులతో కార్యక్రమం [illegible]

శ్రీకాకుళం

స్థానిక ప్రభుత్వ కాలేజి ఆవరణలో ప్రభుత్వ బాలికోన్నతి పాఠశాల ప్రథమ వార్షికోత్సవం యిటీవల జిల్లా కలెక్టరు ఎన్. భగవాన్‌దాస్‌గారి అధ్యక్షతను జరిగింది. కలెక్టరు పతి ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. పోలవరపు బాబూరావుగారు రచించిన నెహ్రూ రూపచిత్రాన్ని కలెక్టరు ఆవిష్కరించారు. విద్యార్థినులు నాటికలను ప్రదర్శించారు.

బోర్డుస్కూలు, పెడన

పెడనలోని బోర్డు హిందూబాలుర పాఠశాలకు శ్రద్ధతో హాజరై చదువుకొనే విద్యార్థులకు బహుమానం ఇచ్చేందుకు యిటీవల సీనియర్ డిప్యూటీయిన్‌స్పెక్టరు పి పాశ్రీరాంగారి అధ్యక్షతను సభ జరిగింది. విద్యలోనూ పారిశ్రామికంగానూ అభివృద్ధి పడుతున్న యీ పూరిలోని బాలురు నూటికి 75 రోజులు పాఠశాలకు రావటమూ, నూలు వడకటంలో ప్రత్యేకకృషి చేయటము ప్రశంసనీయమని శ్రీరాంగారు అన్నారు.

పలమనేరి తహసీల్దార్ బదిలీ

లంచం పుచ్చుకొన్న ఫలితం

చిత్తూరు, మార్చి 7: లంచం పుచ్చుకొన్న నేరమునకుగాను, పలమనేరి తహసీల్దార్ వి. యస్. వత్సేశ అయ్యర్‌ను ఉద్యోగంనుండి బదిలీ చేశారు.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. వి. అళ్వారు నాయుడుగారు పలమనేరు యీ నేరాన్ని పట్టుకోగలిగినట్లు తెలియవచ్చింది.

నిన్న మదనపల్లి పబ్లిక్ లెక్చరు ఆర్. పశుపతిగారు, చిత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వంకటరత్నం నాయుడు, చిత్తూరు ఎ. వి. యం. పబ్లిక్ ఇన్‌స్పెక్టరు గోవింద రాజులచెట్టి గార్లతో కలిసి, తహసీల్దార్ ఇల్లు సోదా చేయగా, ట్రంకు పెట్టెలో రెండు సంచులలో 20 పదిరూపాయల నోట్లు దొరికినవట. నిన్నటి దినమే తహసీల్దార్‌ను అరెస్టుచేసి జామీనుమీద విడుదల చేసినట్లు తెలిసింది. స్వ. వి.

కొత్తసర్లింగ్ ఒప్పందం

ఇరాక్‌కు బ్రిటిక్ సూచన

లండన్, మార్చి 7: స్టెర్లింగు నిల్వలనుగూర్చి కొత్త ఒప్పందం చేసుకు నే నిమిత్తమై ప్రతినిధులను పంపవలసిందని బ్రిటిక్ ఇరాక్ ప్రభుత్వాన్ని కోరి వున్నట్లు అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

రాజమండ్రిలో మంచినీటి సరఫరా అభివృద్ధి

నాల్గవ వడపోతకుండీ యేర్పాటు

రాజమండ్రి, మార్చి 6: రాజమండ్రి మునిసిపల్ వాటర్ వర్కుస్‌లో యిదివరలో 8 వడపోతకుండీలు వుండేవి. వాటి పూర్తి పరిణతితోనూ 12 లక్షల గాలను వున్నా సరియైన పంపింగు శక్తి లోపంవల్ల పూర్తి సరఫరా చేయలేకపోయేవి. ఇప్పుడు నాల్గవ వడపోతకుండీని కట్టించారు. పాతవి మూడున్నూ పూర్తి సక్షయి చేసేందుకు అనుగుణమైన అభివృద్ధిచేశారు. విద్యుచ్ఛక్తి పరుపాయాన్నికూడా ఆ శాఖవారు వాడ్డానం చేశారు. యీ క్రొత్త వడపోతకుండీకి యీ ఉదయం 9-25 గంటలకు, మద్రాసు ప్రభుత్వ చీఫ్ యింజనీరు శ్రీ యం. యన్. తిరుమలయ్యంగార్, ప్రారంభోత్సవము చేశారు. ఇందువల్ల ఇకనుంచి పట్టణానికి రోజుకు 18 లక్షల గాలన మంచినీటిని సరఫరా చేయుటకు అవకాశ మేర్పడింది. ఆరోగ్యశాఖ విజయవాడ డివిజన్ ఎక్సిక్యూటివ్ యింజనీర్ శ్రీ తింబు మల్లారెడ్డిగారు, యీ నిర్మాణము యేనాడో పూర్తిఅయివుండ వేడనీ, కలకత్తానుంచి రావలసిన సిమెంటు గొట్టములు వగైరాలు రవాణా సౌకర్యలోపముచేత ఆలస్యమైనాయనీ, యీ నిర్మాణము పూర్తి అవుటవల్ల గంటకు 25000 గాలన్లు అధికంగా సప్లయి చేసేందుకు అవకాశము కలిగిందనీ చెప్పారు; మ్యునిసిపల్ చైర్మన్ డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావుగారు శ్రీ తిరుమలయ్యంగారు తమ కోరికనంగీకరించివచ్చినందుకు వందనములర్పించారు. కౌన్సిలర్లు శ్రీ ఉండవల్లి కోటీశ్వరరావు, కొరుమూరి సర్వేశ్వరలింగంగార్లుకూడ వారికి వందనము లర్పించారు. ఆంధ్రపవర్ సిస్టం. సూపరింటెండెంటు యింజనీరు శ్రీ వి. పప్పు, శ్రీ తింబుమల్లారెడ్డి (ఆరోగ్యశాఖ ఇంజనీర్,) శ్రీ నారాయణరావు (ఎలెక్ట్రికల్ డివిజనల్ ఇంజనీరు,) శ్రీ ఇవటూరి నాగభూషణరావు. శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి (గానక్ టన్నెల్ కంపెనీ డైరెక్టరు,) స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు మున్నగు ప్రముఖులు పలువురువేడరయినారు. ప్రారంభోత్సవము తర్వాత ఉపాహారవిందు జరిగింది.

తిరుపతి నీటి సరఫరా స్కీము

పురపాలక సంఘంవారిచే 40 వేల రూ. ల మంజూరు

తిరుపతి, మార్చి 4: స్థానిక పురపాలక సంఘంవారు నిన్న చైర్మన్ సి. యస్. రామయ్యగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, తిరుపతి మున్సిపల్ నీటి సరఫరా అభివృద్ధి స్కీమును అమలు జరుపుటకు వీలుగా 40 వేల రూ. లు మంజూరు చేశారు. ఈ మొత్తమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి, వప్పగింత పెట్టాల్సిందిగా కమిషనర్‌కు ఆదేశించారు. ఈ స్కీము ప్రకారం స్వర్ణముఖి, కల్యాణినదుల సంగమంవద్ద చంద్రగిరి సమీపంలో ఒకబావి త్రివ్వి పంపులద్వారా, ప్రధానమైన వాటర్ వర్కుస్‌లోకి నీరు సరఫరాచేస్తారు. అక్కడినుంచి పట్టణానికి నీరు సరఫరా చేస్తారు. ఈ స్కీము పూర్తి అయితే పట్టణానికి నీటికొరత తీరవచ్చు. (స్వ. వి.)

చిత్తూరులో నీటిసద్దడి నివారణకు ప్రజాసేవక సంఘ కృషి

చిత్తూరు, మార్చి 4: ఈ పట్టణంలో ప్రజలు నీటికై పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఇటీవల స్థానికమైన ప్రజాసేవక సంఘంవారు లారీలో నీటిని నింపుకొనివచ్చి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. (స్వ. వి.)

రొంపేరు మురుగు కాలువ స్కీము

1954 నాటికి పూర్తికాగలదు

గుంటూరు, మార్చి 5: రొంపేరు మురుగు కాలువలను శాఖోపశాఖలుగా చేసి వరదలవల్లవచ్చే నష్టాన్ని తగ్గించి 10 వేల ఎకరాలధూమికి నీరు సరఫరా చేసే రొంపేరు మురుగు కాలువస్కీము 1954 మార్చి నాటికి పూర్తికాగలదని యిటీవల జిల్లాకలెక్టరు అధ్యక్షతను జరిగిన గుంటూరు జిల్లా ఆహారోత్పత్తి సంఘ సమావేశంలో సమర్పించబడిన నివేదికలో పేర్కొనబడింది. పల్లికి వర్కున్న, యిరిగేషన్ స్కీములక్రింద 4327 ఎకరాలు సాగై 2052 టన్నుల ఆహారధాన్యం పండించారనీ, అధికాహారోత్పత్తికి మరికొన్ని స్కీములు ఆమలులో వున్నాయనీ యీ నివేదికలో పేర్కొనబడింది. రొంపేరు కాలువమీద నిర్మించవలసిన మూడు వంతెనల నిర్మాణం పూర్తి కావచ్చిందనీ, యింకా ఒక రైల్వేబ్రిడ్జి, ఒక రోడ్డు బ్రిడ్జి కట్టవలసివున్నదనీ, రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో రైల్వే అధికారులు చురుకు గావుని చేస్తున్నారని యీ నివేదికలో చెప్పబడింది. ఇంతవరకు 4 వేల ఎకరాలు సాగుచేసి 1500 టన్నుల ఆహారధాన్యం పండించినట్లు, జిల్లాలో బావులత్రవ్వడం, చెరువుల మరమ్మతు మొదలైన పనులవల్ల 8800 ఎకరాలు సాగయి, 2500 టన్నుల అదనపు పంట అందిందని 1,54,000 ఎకరాలకు ఎరువులు పంచినందువల అదనంగా 9,400 టన్నుల ఆహారధాన్యాలు లభ్యమైనాయనీకూడా యీ నివేదికలో చెప్పబడివున్నది. (స్వ. వి.)

ధాన్యంధర హెచ్చింపు

నవంబర్‌నుంచీ అమ్మిన రైతులకు గూడా వర్తించాలి

రంగాగారి అభిప్రాయం

విజయవాడ, మార్చి 6: "ఇటీవల ధాన్యంధర హెచ్చించినందువ అలాభం, 1951 నవంబర్ నుంచి పచ్చి కంగా ధాన్యం అమ్మిన రైతులకు కూడా ప్రభుత్వం ముట్టజెప్పు గలదని ఆశిస్తున్నాను" అని కృషికార్ పార్టీ నాయకుడు యన్. జి. రంగాగారు ప్రకటిస్తున్నారు.

"ధాన్య నేకరణ విషయంలో, ప్రభుత్వంతో సహకరించాలనే ఆరుద్దా కొద్దీ మిగతా వారికంటె ముందుగా ధాన్యం అమ్మిన రైతులకు, యీ విధంగా జరిమానావిధించడం న్యాయంగాదు. ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఒప్పించి న్యాయం కలుగజేస్తుందని ఆశిస్తున్నాను" అని రంగాగారన్నారు.

రాష్ట్ర రైతుసంఘ సహాయ కార్యదర్శి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారి దినువ ప్రకటన చేస్తున్నారు.

తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో ధాన్యంధరను బస్తాకు 2-0-0 చొ॥ న పెంచుతూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఈ హెచ్చింపుధర ప్రకారం జనవరి 1 వ తేదీనుండీ అమ్మిన వారందరికీ ముదరా యివ్వబడుతుందని కూడా తెలియజేసింది.

పై జిల్లాలలో ముఖ్యంగా గోదావరి జిల్లాలలో బసంగి వగైరా తిక్కుపడ కొలపు పంటలు పండించుతారు. వీటిని, నవంబరు, డిశెంబరు నూసాలలోనే అమ్మివేయటం జరిగింది. దీర్ఘకాలపు పంటలుగూడా అవుసరం కొలదీ కోతలు కాగానే డిశెంబరు నూసంలోనే కొందరు అమ్మివేశారు. డిశెంబరు ఆఖరులో అమ్మినవారికి ఒక ధర, జనవరి మొదటివారంలో అమ్మినవారికి మరొకధర యివ్వటం సరికాదు. అందువల్ల నవంబరు 1 నుంచి అమ్మిన ధాన్యాలకు క్రొత్తరేటు ప్రకారం ముదరా యివ్వాలి.

వడ్లధరను పెంచిన మేరకు బియ్యం ధరను పెంచాలా లేక ప్రస్తుతం యం. పి. బియ్యంపై పనూలు చేస్తున్న సర్ చార్జీని మరికొంత కాలం వసూలు చెయ్యాలా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్త. ఇప్పటికే వడ్లధరకు, బియ్యం ధరకు చాల వ్యత్యాసంవుంది. హెచ్చుధరలవల్ల కొనుగోలుదార్లు చాలా బాధపడుతున్నారు. బియ్యం ధరను ఇంక ఏ మాత్రం పెంచరాదు. ప్రస్తుతం వసూలు చేస్తున్న సర్ చార్జీని కూడా రద్దు చేయాలి. వడ్ల ధరకు, బియ్యం ధరకు వుంటే తేడాను ప్రభుత్వం భరించాలని కోరుతున్నాను.

ధాన్య నేకరణ ఇతోధికంగా జరగాలంటే ప్రభుత్వం మరొక విషయాన్ని గమనించాలి. ప్రస్తుతమున్న జోనల్ పద్ధతివల్ల రైతు తన ధాన్యాన్ని ఏదో ఒక మిల్లు వారికి యివ్వవలసిన వస్తున్నది. కొందరు మిల్లు యజమానులు డిశెంబరు, జనవరి నూసాలలో కొన్న ధాన్యానికి కూడా ఇంతవరకు డబ్బు యివ్వలేదు. శిస్తులు వగైరా అత్యవసర పనులకు డబ్బులేక రైతాంగం చాల బాధపడుతోంది. జోనల్ పద్ధతివల్ల డబ్బు వెంటనే యిచ్చే వేరే మిల్లుకు రైతు తన ధాన్యాన్ని అమ్ముకోడానికి వీలు లేకుండావుంది. కాబట్టి ప్రభుత్వం జోనల్ పద్ధతిని రద్దుచేయాలి. లోగడ మిల్లు యజమానులు కొన్న ధాన్యానికి వెంటనే డబ్బు యిచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

భూపతిరాజు సుబ్బతాతారాజుగారిలా వ్రాస్తున్నారు: ధాన్యంధర హెచ్చిస్తూ యిటీవల చేసిన ఉత్తర్వును, ప్రభుత్వంవారు, 1951 నవంబరులోనే ఆర్థిక చిక్కులవల్ల తడితేర కారణాలవల్ల ధాన్యం అమ్మిన బీద రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని పునః పరిశీలించి సవరించవలెను. అలా చేయనిచో పేదరైతులకు చాలా అన్యాయం చేసినట్లవుతుంది.

జగ్గయ్యపేట వర్తకుని పన్ను దొంగిలింపు

జగ్గయ్యపేట, మార్చి 5: యీ రోజు మధ్యాహ్నం శ్రీరాం సూర్యారావు తన స్వంతదుకాణములో పరుండియుండగా జేబులోయున్న పర్సు దొంగిలింపబడినది. ఆ పర్సులో రు. 696-0-0 లు యున్నట్లు తెలియుచున్నది.

విదేశాలకు అమెరికా సైనిక సహాయం

వాషింగ్టన్, మార్చి 7: అమెరికా క్రిందటిఏడాది ఆఖరివరకు పరస్పర భద్రతాచట్టం రీత్యా ఇతర దేశాలకు మొత్తం 22 కోట్ల టన్నుల ఆయుధాలు, యుద్ధపరికరాలు సరఫరా చేసినట్లు అధ్యక్షుడు ట్రూమన్ ఈ రోజున కాంగ్రెసును తెలియపరిచాను. ఈ మొత్తంలో దాదాపు 3,40,000 టన్నుల యుద్ధ పరికరాలు దూరప్రాచ్యానికి సరఫరా చేయబడినవి. ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాలకు సరఫరాచేసిన యుద్ధ సామానులు, శాకలు ఈ లెక్కలో చేర్చలేదు.

పశ్చిమరాజ్యాల సాయుధ బలం సంపాందించుటకు తీసుకున్న చర్యలు విశ్వాసం క్రమంగా అంతరించినదని కూడా అధ్యక్షుడు ట్రూమన్ కాంగ్రెసుకు సూచించారు.

యంత్రాలసహాయంతో వ్యవసాయం

హైదరాబాదు ముఖ్యమంత్రి పైముఖ్యం

హైదరాబాదు, మార్చి 7: "యువశక్తికి సంబంధించిన అంతర్జాతీయ యాంత్రిక వ్యవసాయంపైన నాకేమీ నమ్మకంలేదు. నమ్మ అభివృద్ధి నిరసకుడని అన్నాపడకొని, భారతీయ కృషికుడు తివ పాంతి పనులతో తివ్రవ్యవసాయాన్ని తాను సాగించాలని నిశ్చయించుకున్నాను" అని యిరిగ్గ మంత్రి రామకృష్ణారావుగారు నేటి సాయంత్రం అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం వారి బహుమతి ప్రధాన సభలో మాట్లాడుతూ చెప్పారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన అ. భా. పశుప్రదర్శనం పంగతి యస్తుకొని ఆయన పోస్యభోరణలో ఇలా అన్నారు:

కాంగ్రెసువాదులమైన మనకు "ఎద్దులు చాలా గర్వకారణం ఆయన్ద్రుల మూలంగానే మేము మన్నటి ఎన్నికల్లో గెలిచాము. అది మనపాలిటికి ఒక సంకేతం. కాంగ్రెసువాదులు కొక్కరికికాదు, దేశంలోని అశేష ప్రజానీకానికి సంకేతమై నెలయు గలిగింది. దేశంలోని జనాభాలో నూటికి 75, 80 వంతుల మంది తమ కడుపుకూటికోసం వ్యవసాయంమీదనే ఆధారపడి వున్నారు. మన దేశం యాంత్రికమయమైన దేశంకాదు. మన వ్యవసాయ కార్యకలాపాల విజయానికి మనమింకా పశుగణాభివృద్ధిమీదనే ఆధారపడుతున్నాము. మన పశువుల బంగడాన్ని మనం పెంపొందింపజేయాలి. రోగాలూ రుజనాలతో అవినడి వయస్సులోనే దచ్చిపోకుండా తగిన జాగ్రత్త వహించాలి. మన ఆర్థిక ప్రగతి మార్గంలో మనలను ముందుకు తీసుకుపోయ్యే వినూతనాంశాలలో పశువులుకూడ ఒకటి కాగలవని నా దృఢ విశ్వాసం."

ఈ సభాధ్యక్షుడు వహించ వలసిందిగా ప్రదర్శన సంఘాధ్యక్షుడైన వి. రామచంద్ర రావుగారు రామకృష్ణరావుగారిని కోరారు. ప్రదర్శన సంఘ కార్యదర్శి సర్దారుల్లా సంగ్రహ నివేదిక చదివారు.

అఖిలభారత పశువు దర్శనాలలో మెప్పు గొప్పలు గడించిన పశువుల యజమానులైన మాపోయిదులు చాలా గర్వకారణం ఆయన్ద్రుల మూలంగా నే మేము మన్నటి ఎన్నికల్లో గెలిచాము. అది మనపాలిటికి ఒక సంకేతం. కాంగ్రెసువాదులక

అనంతపురంజిల్లాలో పరిస్థితికి తగినట్లుగా ప్రభుత్వసహాయం లేదు

క్షామప్రాంతాల్లో ఆస్తుల విక్రయాన్ని నిషేధించాలని జిల్లా రైతుసంఘ తీర్మానం

అనంతపురం, మార్చి 7: ఈజిల్లాలో యేర్పడిన క్షామం యెంతో విస్తృతంగా, భయంకరంగా ఉన్నదీ, పరిశీలిస్తే, ప్రభుత్వం యిస్తున్న సహాయం ఎంతసారంగాదని చెప్పవలసి వస్తుంది. వెంటనే సమగ్రమైన సహాయము నుతలపెట్టకపోతే, విపన్నివారణ చెయిదాటి పోతుంది.

అధికారిత్వ అందిన సమాచారాన్ని బట్టే, కదిరి, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం, తాడిపత్రి తాలూకాలలో మొత్తం 7 లక్షల జనాభాగల 499 గ్రామాలు యీయేడు విపరీతమైన కరువుకు గురికావలసి వచ్చింది. ఆహారము, పశుగ్రాసము, కడకు త్రాగడానికి నీరు దుర్లభమైనాయి. ప్రజలు నూటికి 50 మంది నిరుద్యోగులైనారు. ఈ జిల్లాకు ఎంత ఆహారము, ఎంత పశుగ్రాసము అవసరమో, ఎంతమంది ప్రజా పశుగణము, కరవుచే అల్లాడి పోతున్నదో, అధికారిత్వ లెక్కలు తెలియలేదు.

మెట్టమాగాణి భూములకు భూమిశిస్తులో మూడు 3 లక్షల రూ.లు యివ్వడం జరుగుతుందని, అధికారులు అంటున్నారు. దీనికితోడు జీవనభృతి ఋణాలక్రింద రైతులకు ప్రభుత్వం లక్ష రూ.లున్నూ, బావులను తూడికి తిసి లోతుగా తవ్వించుకోనేందుకు మరో లక్ష రూ.లను ప్రభుత్వం యివ్వదలచింది. అయితే యింతవరకు, యీ ఋణాలలో ఎంతమొత్తం, ఎందరు రైతులకు ముట్టిందీ తెలియదు.

ఆహారము: అధికారవర్గాలలోవిచారించగా ప్రస్తుతం 500 టన్నుల బియ్యము, 800 టన్నుల గోధుమ, 700 టన్నుల యితరధాన్యాలు నిల్వఉందని, యీ నిల్వలు 3, 4 వారాలకు సరిపోవచ్చునని తెలుస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో 191 చౌకధాన్యం దుకాణాలున్నాయి. వీటిద్వారా వారానికి 35 టన్నుల బియ్యము 15 టన్నులగోధుమ 35 టన్నుల యితరధాన్యాలు మూడు 150 వేల ప్రజలకు సరఫరా చేయబడుతుంది. ఈ కొలలో మరో 50 చౌకధాన్యం దుకాణాలు యేర్పాటు కావాల్సి వున్నవి. ఈ జిల్లాకు 1000 టన్నుల బియ్యము, 500 టన్నుల మైలో గోధుమ నిల్వ యుంచబడినది. పల్లె ప్రాంతాలలో భూమిపతివేని కూలీలకు, యేదో కొంతగా పండించే రైతులకు, అవసరమైనవారికి 2 కేజీల్ల బియ్యం 6 కేజీల్ల గోధుమలు రేషన్ యిస్తున్నారు. జిల్లాలో 26 కంజీ పంపిణీ కేంద్రాలున్నాయి. ఇంకో 26 యేర్పాటు చేయబడుతున్నాయి. సగటున ఒక్కొక్క కేంద్రంలో రోజూ 150 మందికి కంజీ యిస్తున్నారు. ఇందుకు యిప్పటి వరకు 8 వేల రూ.లు ఖర్చు చేయబడింది.

జిల్లాబోర్డు ఆధ్వర్యాన ప్రస్తుతం 31 రోడ్డుపనులు జరుగుతున్నాయి. క్షామనివారణ కార్యక్రమం క్రింద మంజూరైన 10 రోడ్డు పనులుగూడా పై 30 లో చేరియున్నాయి. ఈ పనులకు 4 లక్షల రూ.లు వ్యయం కాగల పని అంచనా.

15 ఇరిగేషన్ స్కీములు గూడా యిటీవల ప్రారంభింప బడినవి. ఈ పనులన్నీ ముగియడానికి 150 వేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. ఇటీవల యీ జిల్లాలో పర్యటనకు వచ్చి రెవిన్యూబోర్డు సభ్యుడు, క్షామ నివారణ కార్యక్రమం క్రింద మరికొన్ని ఇరిగేషన్ పనులను ప్రారంభించి, వర్షాకాలం యీ లోపుగానే ముగించాలని తెలియచేశారు. ఈ పై పనులన్నింటిలోనూ, రోజూ 2500 మంది కూలీలు పనిచేస్తున్నారు.

గ్రామీణ నీటి సరఫరా స్కీము క్రింద 204 మంచినీటి బావులు త్రవ్వకంలో ఉన్నవి. 1952 జనవరివరకూ, 196 వేల రూ.లు ఖర్చు పెట్టబడినాయి.

తక్కావీ, జీవనభృతి ఋణాలను త్వరత్వరగా పంపిణీ చేయుటకు గాను యిటీవలే ప్రభుత్వం 7 గురు రెవెన్యూ ఉద్యోగులను నియమించింది.

జిల్లాలో పశుగ్రాసం కొరత ఎంతో ఉన్నదీ అధికారిత్వ తెలియరాలేదు. కాని స్థానిక అధికారి 2 వేల చేళ్ళ గడ్డి దిగుమతి ఇండెంటు పంపారు. అమ్మకానికి మేలా ఉండేదీ చూసి మరి కొన్ని చేళ్లు తెప్పిస్తారట.

క్షామప్రాంతంలో ఆస్తులక్రయ విక్రయాలు నిషేధించాలి

అనంతపురం, మార్చి 8: ప్రస్తుతం రాయలసీమ జిల్లాలో ఏర్పడిన క్షామ పరిస్థితుల దృష్ట్యా, ఈ ప్రాంతాలలో ఆస్తుల క్రయ విక్రయాలు రెండేండ్లపాటు నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేయకపోతే అన్నాస్తులైన వారు పూర్తిగా ఆస్తులను అతిహీనమైన వెలకు పోగొట్టుకొనే ప్రమాదం వున్నదని హెచ్చరిస్తూ అనంతపురం జిల్లా రైతుసంఘంవారు తీర్మానించారు. వాలుగేండ్ల తర్వాత యీ జిల్లా రైతుసంఘాన్ని పునరుద్ధరించి, తరిమెల నాగిరెడ్డిగారిని అధ్యక్షుడుగాను, వై. పాపిరెడ్డిగారిని ఉపాధ్యక్షుడుగాను, బి. సదాశివన్ గారిని కార్యదర్శిగాను, ఎన్. రాజశేఖరరెడ్డి, బి. రామచంద్ర రావుగార్లు సహాయ కార్యదర్శులుగా ను మరి 12 మందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకున్నారు. జిల్లా లంతటా శిస్తు రెమిషను యివ్వాలని, రెమిషన్ యిచ్చే విషయం తేలేవరకు శిస్తువసూళ్లు ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

క్షామప్రాంతాల్లో భారతి దేవిగారి పర్యటన

సర్కారుజిల్లాల్లోవిరివిగా ధాన్యం గడ్డి సేకరింపగలమని హామీ

అనంతపురం, మార్చి 6: రాయలసీమ క్షామ నివారణ సంఘ సభ్యురాలు శ్రీమతి భారతీదేవి రంగాగారు, చిత్తూరుజిల్లా పర్యటన ముగించుకొని, రాష్ట్రీకృషికార్ పార్టీ అర్గనైజింగ్ కార్యదర్శి పి. రాజగోపాలనాయుడు టి. పి. రాజన్, మంత్రివారాయణ రెడ్డి, రామచంద్రారెడ్డి గారలతో కలిసి అనంతపురంజిల్లా, కదిరిబొంతలపల్లి, పెదపల్లి, కొక్కంటి, తిరకల్లు, యల్లంపల్లి తదితర గ్రామాలలో పర్యటించారు.

కదిరి తాలూకా పెదపల్లి, కొక్కంటి, మొదలైన గ్రామాల్లో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి. తివ కల్లులుండి పెదపల్లి వరకూ దాదాపు 20 మైళ్ళ పొడువున ఎక్కడా నీరు కన్పించలేదు. చాలా గ్రామాలు పడగణ విహీనంగా ఉన్నాయి, చాలామంది చర్మాలభరకే పశువులను విక్రయించారు.

కొక్కంటిలో ప్రజలతో భారతీదేవిగారు మాట్లాడుతూ, క్షామ పరిస్థితి యింత విషమించినా ప్రభుత్వం ఇంకా ఉపేక్షించి ఉండడం విచారకరమని, కేంద్ర ఆహారశాఖామంత్రి క్షామప్రాంత పర్యటనలో క్షామము తీవ్రంగా ఉన్న ప్రాంతాలనుపదలి, రైల్వే స్టేషను చూచుకొంటూ వెడతారని తెలియడం బాధాకరంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వం వెంటనే, బీదల సహాయ కేంద్రాలను పెట్టాలని, ధాన్యం రవాణాపైగల నిర్బంధాలను తొలగించాలని రైతుల్లో కొనుగోలు శక్తి తగ్గినందున ప్రభుత్వం విరివిగా పనులు కల్పించి ఋణాలు యివ్వాలి. రాయలసీమ రైతులు పండించే జొన్న, వేరుశనగ పంటలధరలు పూర్తిగా పడిపోయి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. యిప్పుడైనా వేరుశనగపై ఎగుమతి పన్నును రద్దుచేయాలి. జొన్నను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ప్రభుత్వమే కొని రైతులకు సహాయపడాలి. కాళ్ళతింగా కరువురాకుండా చేసేందుకుగాను, ఎక్కువగా మైదరు ఇరిగేషన్ పనులను అమలు జరపాలి" అని భారతీదేవిగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

క్షామప్రాంతాల పర్యటనానంతరం సర్కార్ జిల్లాలో పర్యటించి యీ విపరీత పరిస్థితులను వారికి తెలియపర్చి, సర్వ విధాలా వారు మీకు సహాయపడేట్లు చేయగలనని ఆశిస్తున్నాను" అని హామీ యిచ్చారు.

తిరువాతి కదిరిలో వెంకట శివారెడ్డి గారితోనూ, తదితర అధికార అనధికార ప్రముఖులతోనూ, తాలూకా పరిస్థితులనుగురించి భారతీదేవిగారు చర్చించారు. అనంతపురం జిల్లాబోర్డు అధ్యక్షులైన కె. వి. వేమారెడ్డిగారిని కలుసుకొని, కరవు నివారణకు తక్షణం తీసుకోవలసిన చర్యలను భారతీదేవిగారు విశేషపరచారు. ఇక్కడినుండి ఊరవకొండ వెళ్లారు.

చిత్తూరుజిల్లాలో పర్యటన

శ్రీ పి. తిమ్మారెడ్డి ఎం. ఎల్. ఎ. గారితో కలసి భారతీదేవి రంగాగారు, మార్చి నెల 3 వ తేదీన రంగా గ్రామం వచ్చారు. తివణంపల్లి శ్రీరాములురెడ్డి, గల్లా రామచంద్రనాయుడు బి. భాస్కర్ గారలు స్వాగతమిచ్చారు. రాత్రి 9 గంటలకు జరిగిన బహిరంగ సభలో భారతీదేవిగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు. "ఇప్పటికి అయిదారు ఫిర్కాలలో కనీసం యిరవై గ్రామాలలో నైనా పర్యటించి ఉంటాము. ఎక్కడచూచినా, క్షామదేవత విలయతాండవం చేస్తోంది. ప్రతి చోట తిండిలేదని, నీరులేదని, ఆర్తనాదాలే. అక్కడక్కడా కొన్ని కంజిపంపిణీ కేంద్రాలు పెట్టినప్పటికీ అని ప్రజల కేమూలకు లేకపోయి ఉన్నట్లయితే రైతులు యింతగా దెబ్బతిని ఉండేవారుగాదు. గట్టిగా అందోళన చేయకపోతే రైతులు కూలీలు యీ గుడ్డితనంనుండి బయట పడలేరు. కాబట్టి ఇకనైనా రైతులు, కూలీలు సంఘాలు పెట్టుకొని రైతుకూలీ ప్రజాపార్టీని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

ఇండో చైనా పోరాటం

పైగాన్, మార్చి 8: టోన్కిన్ డెల్టాలో విన్ యెన్ కు దక్షిణంగా తీవ్రపోరాటం జరిగిందనీ, పీట్కిన్ (జాతీయ) పక్షానికి చెందినవారు 50 మంది మనిషోగూరనీ నేటి ప్రెంచి సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతోంది.

రాయలసీమ సహాయనిధి

ఆంధ్ర కాంగ్రెసు సంఘానికి ఇరవై వేలకుపైగా వసూళ్లు

మద్రాసు, మార్చి 4: ఆంధ్ర కాంగ్రెసువారు ఏర్పరచిన రాయలసీమ సహాయనిధికి ఈ క్రిందివారు వితరాళాలు ఇచ్చినట్లుల కార్యదర్శి కళా వెంకట్రావుగారు తెలియ చేస్తున్నారు:—

శ్రీ కె. శ్రీనివాసన్ (హిందూ సంపాదకులు) రూ. 1,000, శ్రీ అనంతరామకృష్ణన్ (షరీఫ్) రూ. 1,000 శ్రీ ఎస్. ఎస్. వాసన్ (అనందవికటన్) రూ. 2,500 మదాపాది సుంగళం ఎస్. త్యాగరాజ మొదల్యార్ రూ. 1,000లు రూ. మొత్తం 20,500లు ఇవాళ్టివరకు వసూలైనవి.

ఎం. ఎల్. ఎల సహాయం: బాపినీడుగారి సూచన

మద్రాసు, మార్చి 7: మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యుడు నూగంటి బాపినీడుగారు యిలా వ్రాస్తున్నారు: "రాయలసీమజిల్లాలలో క్షామపీడితులకు రాష్ట్ర శాసనసభ్యులు చేయగల సహాయం విషయమై నాకు పంపిన కొన్ని ఆలోచనలిస్తాను. మార్చి నెలలో ఎం. ఎల్. ఎ. గా నాకువచ్చే 150 రూ.ల జీతాన్ని క్షామనివారణనిధికి సమర్పిస్తున్నాను.

ప్రస్తుత శాసనసభ్యులు 215 నుండి, కొత్త శాసనసభకు ఎన్నికైన 875 మంది. మొత్తం 590 మంది. ఉన్నారు. ఇదివరకే విరాళాలు యిచ్చినవారు, ఏ కారణంచేతైనా యివ్వని వారు, మరూరు 90 మందివి మినహాయిస్తే మిగిలిన 500 మంది, వాలాగా స్వల్పత్యాగమును చేస్తే 75 వేల రూ.లు క్షామ నివారణనిధికి లభిస్తాయి. సుమారుగా 0.4.0 చొ॥ న గంజితో అన్నమో యిస్తే, 3 లక్షల మందికి ఒక పూట అయినా తిండిపెట్టిన వారమౌతాము.

చిత్తూరు, కడపజిల్లాలలో క్షామ నివారణకు అదనపు కార్యక్రమం

రెవెన్యూ బోర్డు సభ్యుడు, రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షుల ప్రకటనలు

చిత్తూరు, మార్చి 7: రెవెన్యూ బోర్డు సభ్యుడు బి. ఎస్. కుద్వా, రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షుడు బి. భోగప్పగారు చిత్తూరు, కడపజిల్లాలలో తిమ పర్యటనలు పూర్తిచేసుకొని నేటి సాయంకాలమే యిక్కడకు తిరిగివచ్చారు. ఈ జిల్లాలో వర్షాలు కురవనందున ప్రజలు పడుతున్న బాధలను తగ్గించటానికి ప్రభుత్వం యింతవరకు ఎట్టి చర్యలు తీసుకొన్నది వీరు యీ పర్యటనలో పరిశీలించారు.

తుదనపల్లి రహదారి బంగళాలో వీరు శాసనసభ్యులు తిరితిర ప్రముఖులతో చర్చలు జరిపారు. క్షామనివారణ శాఖ కమిషనర్ కూడా అయిన కుద్వాగారు అక్కడ జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ వ్యవసాయకూలీలకు పనులు కల్పించేందుకు యీ రెండు జిల్లాలలోనూ రోడ్డులు మొదలైన వాటికి నిధిని సరఫరా చేసే కొలువుల మరమ్మతు ముఖ్యంగా జరిపించవలసి వున్నదనీ, యీ మరిదిరి పనులకు సంబంధించిన భోగట్టాలు వీలైనంతి త్వరలో పంపవలసిందిగా కలెక్టర్లను కోరామనీ వల్లడించారు. కరువు కొద్దు పనులు సరిగా చేసుకు యిద్దరు అసిస్టెంటు యింజనీర్లు, 8 మంది సూపర్ వైజరు, అధికారిత్వ తిపనులు సరిగా చేసేందుకు ఒక సబ్-డివిజనల్ ఆఫీసరును, ముగ్గురు సూపర్ వైజర్లను మంజూరు చేయమని ప్రభుత్వాన్ని కోరివున్నట్లుకూడా కుద్వా చెప్పారు. ప్రభుత్వం తిలపెట్టే కరువుపనుల జాబితాలో యీ రెండు జిల్లాలలోనూ ఆయా ప్రాంతాలలోని ఆహార సంఘాలు, క్షామ నివారణ సంఘాలు సూచించగల పనులను కూడా చేర్చాలని పల్లె ప్రాంతాలలోని రెవిన్యూ సిబ్బందిద్వారా జరిగిన గోధుమ, ఎర్రజొన్న అమ్మకానికి ప్రభుత్వం సబ్సిడీయిచ్చి, తక్కువ వలలకు ప్రజలకు తిండిగింజలు అందచేయాలనీ, జీవనభృతి ఋణాల మంజూరుకు సంబంధించిన కార్యకలాపాలను తగ్గించి, ప్రతి దరిఖాస్తు వారం రోజులకు మించకుండా పరిష్కరింపబడేట్లు చేయాలనీ, ఆ సమావేశంలో నిర్ణయింప బడినట్లు కుద్వా వల్లడించారు.

కరువు పనులు డిపార్టుమెంటులవారిగా అనులు అవుతున్నది లేనిదీ పరిశీలించనీ, కంట్రాక్టర్లు ప్రతికూలీకనీసం ఒక్క రూపాయి చొప్పున అయినా కూలి యిచ్చేటు చూడమనీ గట్టిగా చెపుతూ పుత్తరువులు జారీ చేసివున్నట్లు కూడా యీయిన చెప్పారు. రెవిన్యూ అధికారులను ఆయా గ్రామాలకువెళ్ళి దరిఖాస్తులు పెట్టుకొన్న వారికి జీవనభృతి ఋణాలు మంజూరు చేయమనికూడా కోరుతూ పుత్తరువు యిచ్చారట.

కుద్వాగారిని ప్రజలతరపున కలుసుకొన్న వారిలో శాసన సభ్యులు టి. ఎస్. వెంకట సుబ్బారెడ్డి, టి. కృష్ణమూర్తి, డి. సీతారామయ్య గార్లు పార్లమెంటు సభ్యుడు టి. ఎస్. విశ్వనాథ రెడ్డిగార్లు, అదితర ప్రముఖులు వున్నారు.

భూమిశిస్తు రెమిషన్

చిత్తూరు, మార్చి 8: ఈ జిల్లాలో వర్షాభావంవల్ల పీడితులైన రైతులకు పూర్తిశిస్తు రెమిషన్ యిచ్చేవిషయమై ప్రభుత్వానికి తగిన సిఫారుచు చేయ రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షుడు బి. భోగప్పగారు నెడెక్కడచెప్పారు. చిత్తూరు జిల్లాకు ఎగుమతి చేయటానికి అనంతపురం జిల్లాలో 700 టన్నుల కొండగడ్డి సిద్ధంగా వున్నదని కూడా తెలిపారు.

రాయలసీమ అభివృద్ధి సంఘ కార్యక్రమాన్ని వివరిస్తూ, ఈసంఘం తాలూకా జిల్లా కమిటీవారు పశుపోషణ విషయంలో జరుపుతున్న కృషి ప్రశంసాపాత్రమైనదని వారు అనుసరిస్తున్న పద్ధతి పశుసంపద దక్షిణవృద్ధికి అదిన్ప్రాయంగా వున్నదనీ చెప్పారు. ఈ స్కీము విస్తరించి పలమనేరి తాలూకాలోని వెంకటగిరికోట, కుప్పం గ్రామాల మధ్య ఒక కేంద్రంలో పశుపోషణ కేంద్రం స్థాపితం కాగలదనీ, ఈ ప్రణాళిక అలస్యంగా చేపడ కారణాన భారతప్రభుత్వం దీనిని పంచవర్ష ప్రణాళికలో చేర్చకపోయినప్పటికీ, ఈ స్కీముల్ల ఒకసారి శ్రేయిస్సు దృష్ట్యా దీనిని పంచవర్ష ప్రణాళికలో చేర్చమని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించటం జరిగిందని ఈయన వల్లడించారు.

నిర్బంధంగా బెంగాలీ భాషాబోధన

తూర్పు బెంగాల్ ప్రభుత్వ నిర్ణయము

ఢాకా, మార్చి 8: తూ. బెంగాలు పాఠశాలల్లో నాల్గవ తరగతి నుండి బెంగాలీభాష కూట్లాడని విద్యార్థులకు నిర్బంధంగా బెంగాలీ భాష బోధించాలని తూ. బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించి తమ నిర్ణయాన్ని పకండరీ విద్యాబోర్డువారికి తెలియజేసింది. ఈ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని విద్యాశాఖాధికారికి ఉత్తరువులు జారీ అయినవి. బెంగాలీ భాష నేర్పడానికి యిప్పుడు యేర్పాటువున్న పాఠశాలలు బెంగాలీ మాట్లాడని విద్యార్థులకు బెంగాలీ బోధించగలుగుతవని ప్రభుత్వంవారు అనుకొంటున్నారు.

తూర్పు బెంగాలుకు కిలీకుజ్జమాన్ హెచ్చరిక

కరాచీ, మార్చి 8: బెంగాలీ భాషకు సంబంధించిన తీర్మానాన్ని తిరుగుతున్న అత్యధిక సంఖ్యాబలమువల్ల నెగ్గించ ప్రయత్నించడం ఉపద్రవకారి అవుతుందని పాకిస్థాన్ ముస్లిం లీగు మాజీ అధ్యక్షుడు చౌదరీ కలీకుజ్జమాను తూ. పాకిస్థానును హెచ్చరించారు. భాషకు సంబంధించిన వివాదమాతమంగా యేర్పడిన పాకిస్థాను క్రమాభివృద్ధికి, తీవ్ర ప్రతిబంధకమని చౌదరీ తివ ప్రకటనలో చెప్పుతూ ఇలా అన్నారు: ఇటీవల జరిగిన అల్లరులకు ఒక్కక్కమ్యూనిస్టులనుమాత్రమే నిందించడం అవివేకము. ఈ అల్లరులకు మొదటి కారణం మనం అవలంబించిన వక్రవిధానాలు, మనలోపాలు. రెండో కారణం. అల్పతూర్వులు, తప్పుతోపమవట్టి నడుస్తున్న ఉత్సాహము, సమిత్వములేని ప్రజాస్వామ్యవాంధ పాకిస్థానీ ప్రతికూల ధోరణి. ఒకవేళ కప్పుడు అందరికీ వెదకగా వుండిన ముస్లిమేతరులు ప్రధాన సమస్యల పరిష్కారానికి నిరుపయోగమవడం అత్యంత శోచనీయము."

గుంటూరుజిల్లా మెట్ట తాలూకాలలో శిస్తురెమిషన్ వివరాలు

మదరాసు, మార్చి 8: కొలమానం సరిగా లేనందున నష్టపడిన గుంటూరు జిల్లా మెటతాలూకాలలో పల్లపుశిస్తు, పల్నాడు, వినుకొండ, వరపాతావు పేట తాలూకాలకు చెందిన 56 గ్రామాలలో మెరకశిస్తు ఈ క్రింది ప్రమాణములలో రిమిషన్ ఇచ్చుటకు ప్రభుత్వం అనుమతించింది.

మాగాణిభూములు (నాన్ డెల్టా ప్రాంతం మాత్రం): తాలును అణాలు అంతికు లోపు పంటకు పూర్తి రిమిషన్ ఇస్తారు. అంతికు మించినపంటకు రిమిషన్ లేదు.

మెరకభూములు: ఆహార పంటలు (తృణ ధాన్యాలు, కాయ ధాన్యాలు) నాల్గు అణాలు అంతికు లోపు ఆహార పంటలకు, పూర్తి రిమిషన్.

ఇతర పంటలు: నాల్గు అణాలు అంతికు తక్కువపంటకు పూర్తి రిమిషన్ పంట నాలుగు అణాలకుమించిన రిమిషన్ లేదు.

నీరులేకమాగాణిభూములలో మెరకపైరు వేసినను మాగాణి మెరకశిస్తు లేదా రిమిషన్ ఇస్తారు. నీటి వనరులు లేక బంజరుగ వదిలిన భూములకు మెరకబంజర్లకుకూడా పూర్తిరిమిషన్ మంజూరు చేశారు.

ఈ ప్రాంతంలోని ప్రభుత్వంవారు వశపరచుకున్న ఎస్టేట్లకుకూడా భూమిశిస్తు రిమిషన్ వర్తిస్తుంది.

వర్షారావుపేట, వినుకొండతాలూకాలలో దెబ్బతిన్న గ్రామాలలో అప్పు వాయిదా వసూళ్లను 1862 ఫసలీ వరకూ వాయిదా వేశారు. 1860 ఫసలీలో కట్టవలసివుండి 1861 ఫసలీకి వాయిదా వేసిన వినుకొండ తాలూకా గ్రామాలలో అప్పువాయిదా వసూళ్లను కూడా 1862 ఫసలీవరకు వాయిదా వేశారు.

బనగానపల్లెలో క్షామపరిస్థితులు: రెవెన్యూమంత్రి వద్దకు రాయబారం

కర్నూలు, మార్చి 8: రెవెన్యూ మంత్రి హనుమంతయ్య సీతారామరెడ్డిగారు యిటీవల యిక్కడకు వచ్చినప్పుడు బనగానపల్లె తాలూకా క్షామనివారణ సంఘ అధ్యక్షుడు నివర్తి వెంకటసుబ్బయ్యగారు, కార్యదర్శి పెండేకంటి వెంకటసుబ్బయ్య, సంధ్యాల పట్టణ కాంగ్రెసు కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యంగార్లు వారిని కలుసుకొని బనగానపల్లెలో ఏర్పడిన క్షామ పరిస్థితులను ఎరుకపరచి, ప్రభుత్వంతక్షణం గంజిపోసే కేంద్రాల సంఖ్య పెంచాలనీ, భూదీ పుత్పత్తి కేంద్రాలు స్థాపించాలని కొన్ని గోడ్డుపనులు ప్రారంభించాలనీ, గర్భిణీస్త్రీలకు, బాలింతలకు ధన సహాయం పత్రసహాయం చేయాలని కోరారు. మంత్రిగారు తగు సహాయం చేయగలమన్నారు. (స్వ. వి.)

నాగిరెడ్డిపల్లెలో గంజిపోసే కేంద్రం అవసరం

కదిరితాలూకా నాగిరెడ్డిపల్లె ప్రాంతంలో క్షామపీడ హెచ్చుతున్నందున స్థానికప్రజలే చందాలు వేసుకొని మొదటిరోజున 120 మందికి సంకటి ముద్దలు పెట్టించారనీ, కాని రోజు రోజుకు యీ ముద్దలకోసం కనిపెట్టుకొని వుండేవారిసంఖ్య పెరిగిపోతున్నదనీ కే. ఆంజనేయులుగారు తెలుపుతూ ప్రభుత్వం యికనైనా యిక్కడ గంజిపోసేకేంద్రం స్థాపించాలని కోరుతున్నారు.

చంద్రగిరిలో గంజికేంద్రం

చిత్తూరుజిల్లా చంద్రగిరిలో యీ 6-వ తేదీన తాలూకా స్పెషల్ ఆఫీసరు యస్. చంద్రారెడ్డిగారు గంజి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఫిర్కా రెవిన్యూఇన్ స్పెక్టరు టి. ఎస్. రుద్ర మూర్తిగారి అధ్యక్షతన 200 మంది బీదలకు గంజిపోశారు. సమీపాన ఉన్న దొర్నకంపాల గ్రామంలో కూడా గంజికేంద్రం ఏర్పాటుచేశారు.

నడిమిచర్ల నడిమిఖండ్రిక గంజిపోసే కేంద్రాలు

నడిమిచర్ల, ఫిబ్రవరి 28: జిల్లా కాంగ్రెసు సభ్యుడు బి. గంగరాజుగారు నేటిఉదయం చిత్తూరుజిల్లా కలెక్టరును కలుసుకొని రాయలచెర్వు ఫిర్కాలో ఏర్పడిన పరిస్థితులు నివేదించారు. కలెక్టరు వెంట నేనడిమిచర్ల నడిమికండ్రిగ గ్రామాలలో గంజిపోసే కేంద్రాలస్థాపనకు పుత్తరువుఇచ్చారు. కదిరాయచెర్వు నుంచి నడిమిచర్లకు రోడ్డువేసే విషయం వాయల్ పాడు తిహశీల్దారుతో చర్చించి తగుఉత్తర్వు యిస్తామన్నారు.

చిత్తూరుజిల్లాలో క్షామం

పుంగనూరుతాలూకా పరిస్థితి

పుంగనూరుతాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ యస్. శేషాచార్యులుగారిలా తెలుపుతున్నారు:

తిండిలేక పస్తులతోమాడి, త్రాగనీరైనా సరిగా దొరకక నిరుపేదలు ఇల్లువాకిలి వదలిపెట్టి కుటుంబాలతో పహాడుంగభద్ర ప్రాజెక్టు, భద్రావతీ ప్రాంతాన్తియులకు వలస వెళ్తున్నారు. తాలూకా అంతా ఎచ్చటచూచినా ప్రజ నిరాసతో దీనంగా యున్నారు. పశువులు దాదాపు చచ్చేందుకు సిద్ధముగా నున్నవి. భావుల్లో చెరువుల్లో నీరులేదు. కొన్నిచోట్ల ప్రజలు ఒక మైలుకుపైగా గల దూరంనుండి నీళ్ళు తెచ్చుకొంటున్నారు. ఆకవిలోని పెట్టలో పైతం ఆకులు (క్షామకాలంలో నిరుపేదలు తినే దేవదారి చెండ్లాకులువగైరాలు) లభించడంలేదు. మధ్యతరగతిప్రజలు పైతం రహస్యముగా కడుపు కృతికై కలబంద, ఈతగడ్డ, అడవిగెనుసు మొదలగు గడ్డలు తింటున్నారు. రబీఫసాయల్లో ధాన్యమున్నా కొనుటకు డబ్బులేదు. అప్పు దొరకదు. వున్న గొడ్డు, గోద, పగలు అమ్మబోతే సరిగా వెలకన్నా కొనే దాతలు లేరు. కనీసం ధర్మం ధరకైనా పశువుల్ని కొనేవారులేరు. వేరుశెనగ, జొన్న బజారులో అమ్మేందుకు ప్రయత్నిస్తే సహకార్లు నాలుగో వంతుధరకైనా అడగడంలేదు. ముఖ్యంగా పేదకడుపులో రగిలే ఆకలి చిచ్చును ఆర్పేందుకు కాలం కలసిరాకపోయినా ప్రభుత్వమే తివ విధిగా తిలచి—పరిస్థితులు విషమించకముందే లాంటి తాలూకాను క్షామ ప్రాంతంగా ప్రకటించి శిస్తురెమిషన్ యిస్తూ పై విషయాలని గమనించి పాయం చెయ్యగలదని ఆశిస్తున్నాను.

క్షయకు క్రొత్తమందు

హాఫ్మన్-లా రోచి సంస్థవారు తమ లేబరెటరీలలో ఉమ్మడిగా జరిపిన పరిశోధనల ఫలితంగా మానవుల క్షయరోగానికి ఒక క్రొత్తమందు కనిపెట్టారు. "రిమిఫాలా" అని పిలువబడే ఈ హైడ్రైజైన్ కాంపౌండు లేబరెటరీ పరీక్షలలోను ఆస్పత్రులలో, శానిటోరియంలలోనుకూడా పటుపుగా పనిచేసినట్లు తెలుపబడింది. ఇంతవరకు తెలిసిన మందులవలెగాక ఇది క్షయక్రిములను చంపునని తెలుస్తున్నది. దీని ప్రభావపరీక్షలు ఇంకా విస్తారంగా సాగింపబడుతున్నవి. ఈ పరీక్షలవల్ల క్షయరోగ చికిత్స ఈ ఔషధంవల్ల విశేషాభివృద్ధి పొందగలదని పూర్తిగ గోచరిస్తున్నది. ఈ క్రొత్తమందు ఉపయోగించడంవల్ల చికిత్సబట్టు చాల తగ్గగలదు.

స్నానసమయపు సౌరభ్యం
దినమంతా నిలిచి ఉంటుంది



ఆమెకు తెలుసును!

ఆమె చాలా దురుకైనది. సాయంత్రం అలసిపోయి యింటికి చేరిన భర్తను నీద దీర్చి ఉల్లాసవంతంగా చెయ్యడం ఎలాగో ఆమెకు తెలుసు. అతడు దుస్తులు మార్చుకునే లోపుగా, ఒక గ్లాసు "టీ" అతనికి అందిస్తుంది.

"చూడండి! ముందు 'టీ' తాగండి: లేకపోతే చల్లారి పోతుంది," అని ప్రేమతో, అనురాగంతో ఆజ్ఞాపిస్తుంది.

భర్తకు రుచించే విధంగా "టీ" తయారు చెయ్యడం ఆమెకు తెలుసు. అందరు ఆదర్శవంతమైన గృహిణులకువలెనే, ఆమెకు కూడా—చక్కెర, పాలు, ఏ పాళ్లలో కలపాలో, వేడి ఎంత ఉండాలో, సరిగా తెలుసు.

చాలా చవకగా, తక్కువ వ్యవధిలో, శ్రమ లేకుండా తయారుచేయగలిగిన పానీయం "టీ" అని వేరే చెప్పాలా?

"మంచి 'టీ' ఒక కప్పు ఎలాగ తయారు చేయుట" అనే పుస్తకం (కొమ్ములతో సహా) ఉచితంగా అడిగినవారికి పంపబడుతుంది. ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి: సెంట్రల్ టీ బోర్డ్, 27 & 28 బ్రేబోర్న్ రోడ్డు, కలకత్తా.

మంత్ర శక్తి నిచ్చే పానీయం
"టీ" త్రాగండి

సెంట్రల్ "టీ" బోర్డువారివల్ల ప్రచురితమైనది.

యావజ్జీవం పింఛను

మీరు పింఛనులేని ఉద్యోగం, లేక, వృత్తి వ్యాపారాలు చేస్తున్నారా? ఈ సులభమైన "స్వయం సహాయ" పెట్టుబడి విధానం ద్వారా మీకుకూడా యావజ్జీవం పింఛను అభిస్తుంది.

ఇప్పుడే ప్రారంభించండి. ఉదాహరణకు రు. 150 విలువగల పన్నెండు సంవత్సరాల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేటును నెలకు ఒకటి చొప్పున పన్నెండు సంవత్సరాలవరకు నియమప్రకారం కొనండి. 1963 లగాయతు ఈ సర్టిఫికేట్లు నెలకు ఒకటి చొప్పున ఫలిస్తుంటాయి. అప్పుడు నెలనెలకు ఒక సర్టిఫికేటుకు సొమ్ము వావను పుచ్చుకోండి. దానిద్వారా మీకు లభించే రు. 75 బోనసును మీరు పింఛనుగా స్వీకరించి, మూలధనం రు. 130 ను తి

టెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీ ఆఫీసు ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1952-53 సంవత్సరమునకు జగ్గయ్యపేట పంచాయతీకి 6 రబ్బిష్ బంట్లు ఆర్డరు సప్లయి చేయుటకున్నూ, మరియు పంచాయతీయొక్క రెండు ట్రిపు డిజైన్ రబ్బిష్ బండ్లు లాగుటకు రెండు బలిష్ఠములైన దున్నపోతులు సప్లయి చేయుటకున్నూ, టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ఈ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారి చే 17—3—52 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు కండీషనులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) యం. నరసింహారావు,
7-3-52. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీ ఆఫీసు ఇందుమూలముగ తెలియజేయునదేమనగా, 1952-53 సంవత్సరమునకు జగ్గయ్యపేట పంచాయతీవారి మాంసము మార్కెటు, కసాయిశాల, కూరగాయల మార్కెట్టు, బండ్ల దొడ్లలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు వేలం పాటలున్నూ, మరియు 1951-52 సంవత్సరములో వసూలు చేసిన పెంట ప్రోసుల వేలం పాటలున్నూ 17-3-52 తేదీ సాయంత్రము 4 గంటలకు పంచాయతీ ఆఫీసు వద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే బహిరంగముగా వేలం వేయబడును గాన పాట పాడదలచినవారు వచ్చి పాడగలరు. పాట కండీషనులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) యం. నరసింహారావు,
7-3-52. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలెను

ఇండియన్ యూనియన్ రాష్ట్రము లన్నిటిలో ప్రాతినిధ్యము లేని జిల్లాలలోను పట్టణములలోను పని చేయుటకు నెలకు రు. 160/-లు ఆపైన జి. ఏ. వగైరాలమీద డిస్ట్రిక్టు సేల్సు ఆఫీసర్ల ఉద్యోగములకు దరఖాస్తులు పంపగోరెదము. మంచి విద్యార్హతంతులై, వ్యాపారాభిరుచి కలిగి, రు. 700/-లు పెట్టుబడి పెట్టగలవారు మాత్రమే దరఖాస్తు చేయగలరు.

William Blackwell & Co. Ltd.,
Wachel Mollah Building,
Mintalla Street, Calcutta 18

మైలో కలపండి

నిజంగా సేవించదగిన పానీయం

నిజంగా చిన్నచిన్న కుటుంబ కలహాలకు జీవితంలో కాలవ్యవధి ఏమాత్రమూ లేదు; కాని, ఈసారి అత్తగారిలో ఎలా తప్పు పట్టుకోగలవు? కోడలుకు తల బంద్రుకలు త్వరగా రాలిపోయి అంత అసహ్యంగా అగపడుతున్నది.

మీకూ ఈ స్థితి రాకుండుటకు మీ తలను తరచుగా టాంకో సువాసనగల కొబ్బరినూనెతో మర్దించుడు. మరియు వారమునకు ఒకసారి తప్పక టాంకో షాంపూతో వెంట్రుకలను కడుగుడు.

టాంకో
కొబ్బరి తైలము
సువాసనగల
మరియు
షాంపూ

A TATA PRODUCT

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

భావనగర్ మహారాజాకు వీడ్కోలు

(1 వ పేజీ తరువాయి)

పుగు హాజరయ్యారు.

శ్రీ సి. యం. కోతారీ గవర్నరు దంపతులకు అతిథులకు స్వాగతమిస్తూ కీ॥శే॥సర్దారు పటేలుపరిణామైన నిర్ణయం చేసారనే ప్రతీతి వుండేది. అది మద్రాసుకు శ్రీ భావనగర్ మహారాజాగారిని గవర్నరుగ వేయటంలో రుజువైందనీ, అన్నారు. సమాజ సేవలో రాణీగారు చూపిన శ్రద్ధకు కొనియాడి ఉదయమేలేచి ఆమె ముఖముచూస్తే రోజంతా ప్రశాంతింగా జరిగి పోతుందని అన్నారు.

గుజరాతీ మండలి అధ్యక్షుడు శ్రీ కేశవలాల్, కే. సా. అభినందన పత్రము సమర్పిస్తూ అవసరం కలిగినప్పుడు సేవలను దేశంకోసం అర్పణచేసి మహారాజులకు మార్గదర్శకులైనారన్నారు. స్వతంత్ర భారతి చరిత్రలో మీ పాత్రి సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందనీ అన్నారు.

గవర్నరుగారు సన్మానమునకుకృతజ్ఞతి తెలుపుతూ దేశం సౌభాగ్య సంపదలతో తులతూగాలంటే ప్రాంతీయ భావాలు లేకుండా అంతా భారతీయులమని అనుకోవాలని ఎక్కడ వున్నా మదరాసు పౌరుల ఆదరాభిమానములను మదివజాలమని అన్నారు.

శ్రీ చగన్‌లాల్ బరాయ్‌గారు అభినందలు తెలిపారు.

మద్రాసు గవర్నమెంటు.

ఇండస్ట్రీస్, కామర్సు డిపార్టుమెంటు.

గ్లాస్ గాజులు, పూసలు తయారు చేయుటలో తర్ఫీదు పొందుటకు గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ అండ్ బీడ్ ట్రెయినింగ సెంటరు, కాళహస్తిలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

తర్ఫీదు కాలపరిమితి ఒక సంవత్సరము. గ్లాసు గాజులు పూసలు తయారు చేయు వృత్తి పని వారికి ప్రాముఖ్య మివ్వబడును. అభ్యర్థులు 18, 25 సంవత్సరములమధ్య వయస్సు కలిగి యుండవలెను. ట్యూషన్ రుసుము లేదు. ఒక్కొక ట్రెయినీకి నెలకు రు. 25/-లు (ఇరువై అయిదు రూపాయలు) స్టయిఫండ్ యివ్వబడును.

"దరఖాస్తు ఫారమునకు" సూపరింటెండెంట్, గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ అండ్ బీడ్ ట్రెయినింగ్ సెంటర్, కాళహస్తి, చిత్తూరుజిల్లాకు స్వంతి అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించి కవరుపంపుతూ వ్రాసికొనవలెను.

దరఖాస్తు తీసుకొనుటకు ఆఖరు తేది 25—3—1952.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు,

ధరల తగ్గుదలకు కారణాలు

భారత వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుని వివరణ

మదరాసు, మార్చి 8: గత సంవత్సరంలో దేవిన్యూ మిగులు ఎక్కువ అయిన ఫలితంగా చలామణి లోని ద్రవ్యం తగ్గిపోవుట ప్రతికూలవ్యాపార నిల్వ, దిగుమతి చేసిన గోధుమల అమ్మకంద్వారా ప్రజల కొనుగోలు శక్తిని చెప్పుకోతగినంతగ తగ్గించుట ప్రస్తుతం అకస్మాత్తుగ ధరలు తగ్గుటకు భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ సి. యం. కోతారీ కారణాలుగ చేర్కొన్నారు.

వ్యాపార తిరుగుణంలో లావాదేవీల ప్రమాణము నిలువుటకు తగినంతగ దేశంలో పరపతి సౌకర్యాలను వుంచనిఎడల ధరలలో జేసులు ఏర్పడి తిద్వారా సంభవించే నష్టమువల్ల ఇక ముందు స్థైర్యం సడలిపోతుందని వారన్నారు.

కనుక ప్రభుత్వం విశ్వాసం స్థైర్యం చెడకుండా సకాలంలో తగు చర్యలు తీసుకోవాలని కోతారీగారన్నారు.

శ్రీ కోతారి ఇంకా ఇల్లాలనన్నారు ఇటీవల ఏర్పడిన ధరల తగ్గుదల నూతన యుగప్రారంభ చిహ్నమనని హర్షించతగినిందని కొంతమంది భావిస్తూన్నారు. మనదేశంలో ధరలను కనీస మట్టంలో వుంచటం వాంఛనీయము నేది నిజమే అయితే ఇటీవల ఒక్కసారిగ షేర్లు, వస్తువులధరల తగ్గుదల ప్రమాదంగ పరిణమించకుండా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవలసివుంది. వస్తువుల వుత్పత్తి పెరిగి ధరలు తగ్గలేదు. నేటికీ వాడకం వస్తువులు ఎగుమతిచేసే వస్తువుల వుత్పత్తి తగినంతగ లేదు. కనుక ఈ మాంద్యమునకు డిమాండు, సప్లయిలను కారణంగా చెప్పుటకు వీలులేదు. ఎగుమతి సుంకవిధానం కూడా ధర తగ్గుదలకు కొంత కారణం అయింది. కనుక ఎగుమతి సుంకవిధానము పునః పరిశీలన చేయాలి. కేవలం ధరలు తగ్గినందున జనసంపద పెరగదు. సంపద పెరగాలంటే ఉత్పత్తి ఎక్కువ కావాలి, కొనుగోలుశక్తి ఎక్కువ కావాలి, అని అన్నారు.

ప్రభుత్వమే కారణం

హైద్రాబాద్ వాణిజ్యమండలి అధ్యక్షుని ఆరోపణ

హైద్రాబాదు, మార్చి 8: దేశమంతటా ధర అంతా తీవ్రంగా పడిపోవడానికి భారత ప్రభుత్వం విపరీతంగా ఎగుమతి సుంకాలను విధించడమే కారణమని, హైదరాబాదు వాణిజ్యమండలి అధ్యక్షుడు లక్ష్మీచంద్ చెల్లాని ఇవాళ పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆరోపణచేశారు.

"ఇంతవరకు ధరల తగ్గుదలవల్ల వర్తకులకు పెద్దవిపత్తేమీ రాలేదు. అయితే పెద్దపెద్ద వాణిజ్య సంస్థలు తాము లోగడ చేసుకొన్న ఒప్పందాలను పాటించి నిరాకరిస్తే, వర్తకులు తీవ్రంగా నష్టపడతారు. భారత ప్రభుత్వం వెంటనే ఎగుమతి సుంకాలను రద్దు చేయాలి. బ్యాంకులు, అప్పులకు హామీలు తినఖాలు కావాలని పట్టుబట్టకూడదు" అని ఈయన అన్నారు.

ప్రపంచంలో ఉత్పత్తి అధికంకావడం, లోగడ కొన్ని నిల్వచేసిన వర్తకులు విడుదలకావడం, వీటికితోడు భారతప్రభుత్వ ఎగుమతి సుంకాలు ఈ మాంద్యానికి కారణం. దేశంలో ధరలు యింతే పడిపోయినాగూడా, విదేశాల నుండి సరకు దిగుమతులు యథాప్రకారంగానే ఉండడం-ఈ రెంటిమధ్యపడి వర్తకలోకం నలిగిపోయింది. హైద్రాబాదు ప్రభుత్వము, పరిస్థితులను వాస్తవిక దృష్టితో గమనించి, సముచితమైన చర్య తీసుకోగలదని ఆశిస్తున్నామని లక్ష్మీచంద్ చెల్లాని అన్నారు.

విజయవాడ మార్కెట్ పరిస్థితి

విజయవాడ, మార్చి 7: ధరల తగ్గుదల లోకు వ్యాపారులకు సంబంధించినదిగానే ఉన్నదిగాని చిల్లర వ్యాపారంలో మార్పేమీ లేదు. కొనుగోలుదారులకు యీ తగ్గుదల యేమీ లాభదాయకంగా లేదు. ఉదాహరణకు గతివారం ప్రారంభంలో వెయ్యి 180 రూ. లు అమ్మిన కొబ్బరికాయలు యీ వారం 120 రూ॥ న అమ్ముతున్నది. కొనుగోలుదారు గతివారం ధరకే గిట్టుబడుతున్నాయి. బెలం కంట్రోలు ధరకంటే దాదాపు సగానికి అంటే మ 1 కి 2-12-0 3-0-0 కు పడిపోయినది. కాని కొనుగోలుదారు పీ 1 కి 0-10-0 కే లభిస్తున్నది. నిన్నటికి యివాళటికి అపరాలలో కొంత తగ్గుదల కనపరుస్తున్నారు. ఈ ధర తగ్గుదల రైతుల దగ్గరనుంచి అపరాలు కొనడానికి ఉపకరిస్తుందేమోగాని కొనుగోలు దారులకు యింతవరకు లాభించలేదు. శనగలు కంట్రోలుధర మ 1 కి రు. 14 కంటె ఎక్కువ అమ్ముతున్నారు. నీ మెంటు, ఇనుముబియ్యము మొదలైనవాటి వర్తకం ధరలకంట్రోలు వల్ల సాఫీగా సాగుతోంది. గుడ్డల వర్తకం మామూలుగానే ఉంది. బ్యాంకులవారు యిచ్చిన అప్పులు యివ్వడం లేదన్న సంగతి పాఠకులకు విదితమే. డ్రాపుల మీద నూటికి 25 వంతున వడ్డీ వసూలు చేస్తున్నారు. ఇదివరకు యిస్తున్న అప్పులలో నూటికి 20 వంతుల అప్పులే వర్తకులకు యిస్తున్నారు. వడ్డీ వ్యాపారం మామూలుగానే జరుగుతున్నా తనఖా పెట్టడం తప్పనిసరి అవుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

పర్యటిస్తున్న నేపాల్ మంత్రులకు ప్రధాని కోయిరాలా పిలుపు

ఖట్మాండూ, మార్చి 8: పర్యటిస్తున్న మంత్రులు 72 గంటలలో రాజధానికి తిరిగి రావాలని నేపాలు ప్రధాని శ్రీ ఎమ్. పి. కోయిరాలా కోరారు. ప్రధాని పిలుపును నేపాలు రేడియో గత 24 గంటలలో రెండుసార్లు బ్రాడ్ కాస్టు చేసింది. 12 మంది మంత్రులలో 8 మంది యిప్పుడు ఖట్మాండూలో వున్నారు. తిక్కినవారు పర్యటన చేస్తున్నారు. ప్రధాని తన తోడి మంత్రులను యెందుకు తిరిగి రమ్మన్నాడో తెలియలేదు. కాని, మంత్రివర్గంలో మార్పులు జరగనున్నవని అనధికార వర్గాలవారు అంటున్నారు. ప్రధాని కలకత్తానుండి నేడే ఖట్మాండూకు తిరిగివచ్చారు. ప్రధాని సోదరుడు శ్రీబి.పి.కోయిరాలా గూడా ప్రధానితో వచ్చారు. ఈయిద్దరిమధ్యా యేర్పడిన పార్టీ విభేదాలు తొలగినవని తెలుస్తున్నది.

బ్యాంకు అప్పులు యివ్వకపోవడం వల్ల ధాన్యసేకరణకు పెట్టిన జోనల్ పద్ధతి రైతుకు చాలా యిబ్బంది కల్గిస్తోంది. నిర్ణీతమైన మిల్లుయజమానికే ధాన్యాన్ని యివ్వాలి. రైతు ఆ మిల్లుయజమాని వెంటనేగాని, కొద్దికాలంలోగాని డబ్బుయివ్వలేడు. కారణం బ్యాంకులు అప్పులుయివ్వకపోవడమే. ఆ ధాన్యాన్ని ప్రభుత్వపరంజేసి, వాగుడబ్బు యిచ్చిన జాబితా రైతుకు డబ్బునుపంపాలి. అప్పటికి చాలా కాలాతీతమవుతుంది. ఈలోగా రైతులకు శిస్తులుకట్టడానికి ఇతర ఖర్చులకు సంకటంకల్గుతుంది.

పైగా మిల్లుయజమానికి అనేకఇతర వ్యాపారాలున్నసంగతి సర్వసామాన్య విషయం. ఆ వ్యాపారాల తాకిడివల్ల బ్యాంకులలో అప్పులు పుట్టకపోవడం వల్ల, ప్రభుత్వం సేకరణకిచ్చేడబ్బును సరాసరి రైతుకుచేరుతుందనే నమ్మకం లేదు. ఉత్పత్తిపెరుగుదల ఆధారపడని యీ ధరలతగ్గుదలవల్ల రైతులకు వేతనాలు పుచ్చుకొనేవారికి లాభకరం కావలసిందిపోయి యీ పట్టి వార్తా ప్రాముఖ్యమై పోయింది.

వర్తకుల ఆందోళన

విజయవాడ, మార్చి 8: పి. టి. ఐ. విలేఖరి యిలా వ్రాస్తున్నాడు.

విజయవాడ మార్కెటులో అన్ని వస్తువుల ధరలు నిన్నమొన్న మరింతదిగజారిపోయాయి. ఇంతలో ధరలు మళ్ళీ కోలుకొనే సూచన కన్పించడం లేదు. మార్కెట్టు కొనుగోలు దారులకు చాలా అనుకూలంగా ఉన్నప్పటికీ కొనుగోలేమీ కన్పించడంలేదు. టోకువ్యాపారం మార్కెటులో వేరసారాలు స్థబ్దంగా ఉన్నాయి.

బొంబాయిలోనూ, దేశంలో తడి తరప్రాంతాలలో ప్రతిధరలు, తత్ఫలితంగా బట్టలధరలు బాగా పడిపోయినట్లు వార్తలు వస్తున్నప్పటికీ యిక్కడమాత్రం బట్టలధరలు ఆశ్చర్యతగ్గలేదు. ఏవో గిరాకీలేని కొన్ని రకాల బట్టలకుమాత్రం ధర రూపాయికి 0-6-0 తగ్గింది. బట్టధర తగ్గకపోవడానికి కారణం యిది పెండ్లిండ్లకాలమవడమని తెలుస్తున్నది. అయితే, కొన్ని కులాలకు చెందిన రైతులు, ధరలు ఇంకా తగ్గుతాయని ఆశతో, తమపిల్లల పెండ్లిండ్లు ప్రస్తుతానికి వాయిదా వేసుకొన్నారు.

ధరలు యింతతీవ్రంగా పడిపోవడానికి, తామిచ్చే అప్పులకు అడ్వాన్సులకు తనఖాలు కావాలని బ్యాంకులు పట్టుబట్టడం యీయేడు పంటలు బాగా పండటం, విదేశ ఎగుమతి వ్యాపారం తగ్గిపోవడం, వెండి బంగారు ధరలువిపరీతంగా పడిపోవడం యివన్నీ కారణాలని, యిచటి వర్తకులు అంటున్నారు. ధరలింకా పడిపోకుండా అరికట్టడానికి వెంటనే యేదైనా చేయకపోతే అనేకమంది వ్యాపారస్తులు సర్వనాశనంకాక తప్పదని, వర్తకులు ఆందోళనపడుతున్నారు. వర్తకులకు పరపతి సౌకర్యాలు కల్పించడం ఎగుమతి పన్నులను తగ్గించడం మొదలైన పనులు చేస్తే, యీ వినాశం లేకుండా చేయవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

పప్పుదినుసులపైసర్చార్జిని రద్దుచేయడానికి హైద్రాబాద్ ప్రభుత్వం నిశ్చయించిందని, తెలియడంతో, యిచటి వ్యవసాయోత్పత్తి మార్కెట్ వేరసారాలు మరీ నీరసించిపోయాయి.

చిలరవ్యాపారం మార్కెటులో కొన్నివస్తువుల ధరలు, టోకుధరలకు అనుగుణంగా తగ్గాయికాని యింకా అనేకవస్తువులధరలుఅలాగేవున్నాయి. కందులు పెసలు మొదలైన కాయధాన్యానికి చిల్లరధరలు 30% పసుపుకు, 60% చింతపండు, బెల్లం 45% తగ్గాయి. మెరపకాయల చిల్లర ధర 12% మాత్రమే తగ్గింది. నువ్వులనూనె ధర 20% మాత్రమే తగ్గింది కాని, మిగతా తినుబండారపు నూనెలు ధరలు 35 నుండి 45% దాకా పడిపోయినవి.

టోకు మార్కెట్‌లో జనవరి నెలలో బస్తా 45 రూ. లు అమ్మిన కందులు, యిప్పుడు 28 రూ. లు అయినా కొనేదిక్కులేదు.

గోనె సంచులు జనవరిలో 46 రూ. లు అమ్మినవి. ఇప్పుడు 16 రూ. లు అన్నా ఎవరూ కొనడంలేదు. హైద్రాబాద్ వచ్చి పెసలు జనవరిలో బస్తా 48 రూ. లు యిప్పుడు 35 రూ. లు ధరపలుకుతుంది. ఒక్క బెజవాడలోనే పచ్చి పెసలు 30 వేల బస్తాలు నిల్వఉన్నవి. నల్ల పెసలు బస్తా 1 కి డిసెంబరులో 71 రూ. లు జనవరిలో 58 రూ. లు ధర ఉన్నది. యిప్పుడు 38 రూ. లు.

స్టేట్ కౌన్సిల్ అభ్యర్థులు

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘనిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 8: కాంగ్రెసు తరఫున స్టేట్ కౌన్సిలుకు ఎవరెవరిని అభ్యర్థులుగా నియమించాలి అనే విషయమై కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీ మూడురోజులుగా ఇక్కడ జరుపుతున్న సమాలోచనలు నేటితో సమాప్తం అయినవి. ఒక కొద్దిమంది అభ్యర్థుల పేర్లు మినహా జాబితా ఇంచుమించు పూర్తి అయినట్లే చెప్పవచ్చును. నికరమైన పూర్తి జాబితా ఒకటి రెండు రోజుల్లో ప్రకటించబడగలదని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వ మంత్రులు ఎస్. గోపాలస్వామి అయ్యంగార్. సి. సి. విశ్వాస్, ఆర్. ఆర్. దివాకర్ గారలు మద్రాసు, పశ్చిమ బెంగాలు, బొంబాయి రాష్ట్రాలనుండి స్టేట్స్ కౌన్సిలుకు అభ్యర్థులుగా పోటీచేస్తారు.

ఎన్నికల కమిటీ తయారు చేసిన అభ్యర్థుల జాబితాలో స్త్రీలు పన్నెండు మందిదాకా వున్నారు.

ఈ జాబితాలోని కొందరు ప్రముఖుల పేర్లు ఇవి:—డా॥ పట్టాభి సీతారామయ్య, కె. రామారావు, వి. ఎస్. ఒబెదుల్లా. మౌనా హెన్స్మన్ సతి, శ్రీ శంభుప్రసాద్, సదానంద్ హెగ్డే, సి. పి. సుబ్బయ్య(మద్రాసు) నాషిర్ అలీ, సురేశ్ చంద్రముజుందార్, రాజపత్ సింగ్ డ్యుంగల్, శ్రీమతి మాయాదేవి ఛత్రి (పశ్చిమ బెంగాలు); కాప్టెన్ అవధేశ్ ప్రసాద్ సింగ్, బనార్సీదాస్ చతుర్వేది (వింధ్యప్రదేశ్); శ్రీమతి లక్ష్మీమీనన్, రాజేశ్వర ప్రసాద్ నారాయణ సింహ, బ్రజకిశోర్ ప్రసాద్ సింహ, జఫర్ ఇమామ్, మజార్ ఇమామ్ (బీహారు); రెజాదాహంస్ రాజ్, డా. అనూప్ సింగ్ (పంజాబ్).

ఇక ఉత్తర ప్రదేశ్ నుంచి ఎంచుకోబడిన వారిలో ముఖ్యులు: డా. జకీర్ హుస్సేన్, ఛత్రారి నవాబు, లీయక్ అజియాజ్ రసూల్, బాబు గోపీనాథ్ సింగ్, కేవ్లాంభాటియా (పరిహద్దు రాష్ట్రంలో ఈయన కొంతికాలం ఖాన్ సాహెబ్‌కు పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేశారు.)

మధ్యప్రదేశ్ జాబితాలో ముఖ్యంగా పేర్కొనవలసినవారు పేరు:

శ్రీమతి డా. సీతా పరమానంద్, డా. రఘువీరభాగ్ ప్రసాద్ సింగ్ (కొండజాతి), డా. డబ్ల్యు. ఎస్. చిర్లింగై, ఆర్. ఎమ్. దేశముఖ్.

ఎగువ శాసనసభలు

ఇవ్వాళ దాఖలైన నామినేషనులు

మదరాసు, మార్చి 8: అసెంబ్లీ సభ్యులు ఎన్నుకోవలసిన కౌన్సిల్ సభ్యత్వానికి పశ్చిమ గోదావరిజిల్లా శ్రీ పెండ్యాల రంగారావు గారు నామినేషన్ దాఖలుచేశారు.

శ్రీ ఎస్. ముత్తయ్య మొదలియార్ రాజ్య పరిషత్ సభ్యత్వానికి నామినేషన్ దాఖలుచేశారు.

రిటర్నింగ్ ఆఫీసర్ల సమావేశం

వైప్పత్తిక ప్రాతినిధ్య విధానంపై ఓటు మార్పిడి పద్ధతిద్వారా జరుగు కౌన్సిల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను చర్చించుటకు ప్రధాన ఎన్నికోద్యోగి శ్రీ ఎస్. వంకటేశ్వరన్ ఇవ్వాళ సెక్రటేరియట్‌లో కవున్సిల్ ఎన్నికలకు నియమించిన రిటర్నింగ్ ఆఫీసర్లను సమావేశపరిచారు.

ఈ విధానముక్రింద ఓట్లను లెక్కపెట్టవలసిన పద్ధతిని ప్రధాన ఎన్నికోద్యోగి కలెక్టర్లకు వివరపరచారు.

2 నిమిషాలైనా సాగకుండా కొరియా చర్చల వాయిదా

కమ్యూనిస్టుల హెచ్చరిక

పాన్‌ముంజాన్, మార్చి 9: కొరియాలో యుద్ధవిరమణ సర్వసేనాధిపతులు చేయవలసిన ఏర్పాట్లగురించి చర్చించటానికి ఐక్యరాజ్య ప్రతినిధులూ, కమ్యూనిస్టు ప్రతినిధులూ ఈ వేళ మళ్ళీ సమావేశం అయినారు. సంప్రతింపులు సరిగ్గా 2 నిమిషాలన్నా జరిగాయో లేదో, సమావేశం మరొక్కటికివాయిదా వేయబడింది. సంప్రతింపులు ఏరోజున ఇంత తక్కువసేపు జరగలేదు.

అపరిష్కృతమయిన విషయాలలో తమ అభిప్రాయం ఏమిటో కమ్యూనిస్టులు ఎరిగిందేనని, అందుచేత తాము ఇప్పుడు కొత్తగా చెప్పవలసింది ఏమీ లేదనీ ఐక్యరాజ్య ప్రతినిధి కల్నల్ డాన్లో సమావేశంలో స్పష్టంచేశారు.

మంచూరియాలో ఐక్యరాజ్య యుద్ధ ఖైదీలు

కమ్యూనిస్టు యుద్ధ ఖైదీలను తమవైపుకు తిప్పుకోటానికి ఐక్యరాజ్యాల వారు పన్నాగాలు పన్నుతున్నారని, ఈ ప్రయత్నాలను ఇంతితీవ్రంగా నాలించని పక్షంలో దిద్ది ప్రస్తుత విషయాలకే పరిమితమై వుండాలని కమ్యూనిస్టు ప్రతినిధులు హెచ్చరిక చేశారట.

కొత్త గవర్నర్ శ్రీ ప్రకాశ్

మద్రాసుకు ప్రయాణం: ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, మార్చి 8: మద్రాసు కొత్త గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు ఢిల్లీనుంచి ఈ సాయంత్రం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌మీద మద్రాసుకు ప్రయాణమైనారు. శ్రీ ప్రకాశ్ గారు మార్చి 11 వ తేదీన గవర్నరుగా ప్రమాణస్వీకారం చేస్తారు. అనేక మంది పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వ మంత్రులు స్టేషన్‌దాకావచ్చి శ్రీ ప్రకాశ్ గారిని సాగనంపారు. ఈ సాగనంపడానికి వచ్చినవారిలో పరోక్ష న్యాయశాఖామంత్రి డా॥ కట్జూ, విదేశశాఖ సహాయమంత్రి కేస్కార్, పర్యాటక శాఖ సహాయమంత్రి బురా గొహైన్ మొదలైన ప్రముఖులు ఉన్నారు. శ్రీ ప్రకాశ్ గారు రైలులో బయలుదేరేముందు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:- "నన్ను యిక్కడ ఎంతో ఆదరించి గౌరవించిన నా మిత్రులకు ఢిల్లీ పౌరులకు, నా మంత్రిత్వ బాధ్యతలలో నాకు తోడ్పడిన ఉద్యోగులకు హృదయపూర్వకంగా నా కృతజ్ఞత విన్నవించుకోగోరుతున్నాను. ప్రజాప్రతినిధి సభకు సభ్యుడుగా ఎన్నిక అయికూడా తీరా ఆ సభ సమావేశం కాకమునుపే ఇలా గవర్నరుగా వెళ్ళిపోవలసి రావటం నా మనస్సుకు ఏమీ బాగాలేదు. ఎన్నికలలో నా గెలుపుకోసం కృషి చేసిన నా మిత్రులందరికీ నేను చేసిన ఈ అపచారానికి ఏమని సంజాయిషీ ఇవ్వాలో నాకు తెలియకుండావుంది. నేను యెక్కడ వున్నా వారందరికీ ఇదివరకులాగానే నాకు చేతనైన సహాయం అంతా చేస్తూ వుంటానని మాత్రం హామీ ఇవ్వగలను.

ఇక నేను చెప్పవలసిన చివరిమాట ఒకటి వుంది. అది మద్రాసురాష్ట్ర ప్రజలను గురించింది. వీరికి నా అభివందనాలు అందజేయగోరుతున్నాను. మద్రాసు రాష్ట్రాన్ని యెదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించటంలో ఈ రాష్ట్రప్రజలు నాకు సర్వవిధాలా తోడ్పడగలరని నా విశ్వాసం. మద్రాసు పత్రికలు మద్రాసు ప్రజలు నన్ను గురించి చేసిన ప్రశంసలకు కృతజ్ఞత తెలుపగోరుతున్నాను. నేను మదరాసుకు చేరుకోటం యెప్పుడెప్పుడని ఆ శుభముహూర్తంకోసం ఉత్సాహంతో యెదురుచూస్తున్నాను.

మంత్రివర్గాల నిర్మాణం: నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 8: కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ రేపటిరోజున ఆయా రాష్ట్ర కాంగ్రెసు పార్టీనాయకులతో మంత్రివర్గాలను నిర్మించటం విషయమై సంప్రతింపులు ఆరంభిస్తారు.

తిరువాన్కూర్ కొచిన్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే విషయం చర్చించడానికిగాను ఎ. జె. జాన్, పి. గోవిందమీనన్, టి. ఎమ్. వర్గీస్ గారలు ఢిల్లీకి ఇదివరకే వచ్చి వున్నారు.

పండిట్ నెహ్రూ రేపు ముందు వీరిని కలుసుకుంటారు; వీరితో సంప్రతింపులు అయిన అనంతరం, తమిళ ఆంధ్ర కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు కామరాజ నాడార్ సంజీవరెడ్డి గారలతో మద్రాసు వ్యవహారం గురించి చర్చిస్తారు.

ఇక పోతే బీహారువిషయం. బీహారు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకత్వ పదవికి ప్రస్తుత ప్రధానమంత్రి శ్రీ కృష్ణసింహ, ఆర్థికశాఖామంత్రి శ్రీ అనుగ్రహ నారాయణసింహ గారలు ఇద్దరు పోటీచేస్తున్నారు. వీరు ఇరువురును పండిట్ నెహ్రూ రేపు సాయంత్రం కలుసుకుంటారు. ఈ కలుసుకొనేలోపలే, ఈ వివాదను ఉభయులు తమలో తాము సర్దుబాటు చేసుకోగలరని ఆశించబడుతున్నది. పైపున్న, వింధ్యప్రదేశ్ నాయకులు కూడా పండిట్ నెహ్రూను రేపు సందర్శిస్తారని తెలుస్తున్నది.

హైద్రాబాదు అసెంబ్లీ

21-వతేదీనాడు తొలిసమావేశం

హైదరాబాదు, మార్చి 8: ఇదివరకనుకొన్నట్లు 27-వ తేదీనకాక హైద్రాబాదు శాసనసభ తొలిసమావేశం 21-వ తేదీనాడే జరుగుతుందని ఇవాళ అధికార పూర్వకంగా ప్రకటింపబడింది.

తాత్కాలిక బడ్జెట్టును సాంగోపాంగంగా పరిశీలించి వెలాఖరు లోపలనే ఆమోదించుటకు వీలుగా ఈ మార్పు చేయబడింది.

ఈ తొలిసమావేశం ఈ నెలాఖరు వరకూ మాత్రమే కొనసాగుతుంది.

హైద్రాబాదులో ధాన్యసేకరణ ధర హెచ్చింపు

హైదరాబాదు, మార్చి 8: మద్దుపకు ఒక రూపాయి హెచ్చింపు చేసి సేకరణ ధర హెచ్చింపు చేయుటకు హైదరాబాదు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

చెన్నపట్నం అందాలరాణి

పోటీలో శ్రీమతి సూర్యకుమారి ఎన్నిక

మదరాసు, మార్చి 8: కుమారి టి. సూర్యకుమారి మదరాసు అందాలరాణిగను, లలితాద్రుద్ర తెంగుళూరు అందాలరాణిగను నిన్నరాత్రి ఐదెండుగ్రాంథ్సునందు సైనిక క్లబ్బులో జరిగిన అందాలపోటీలో ఎన్నుకోబడ్డారు. మదరాసునుండి పోటీ చేసిన వారిలో హేమమాలిని విజయరాఘవన్ తెంగుళూరునుండి పోటీచేసిన లీలాభగవంతి రాజ్ అనే కన్యలు యీ పోటీలో రెండవస్థానం వహించారు. పైనలుగురు కన్యలు బొంబాయిలో జరుగనున్న భారతదేశం అందాలరాణితుది నిర్ణయం పోటీకి పంపబడుతున్నారు.

మొత్తంమీద 12 అంగనలు పోటీ చేశారు. మదరాసునుండి పోటీచేసిన వారు టి. సూర్యకుమారి, మిస్ ఈవా హెన్సన్, మిస్ మెనికా రాడ్రిగ్సు, స్వర్ణాంబాళ్, మిస్ పమేలా కార్కూ, రాజీవలోచన, హేమమాలిని విజయరాఘవన్. తెంగుళూరునుండి లలితాద్రుద్రా, లీలాభగవంతి రాజ్, దినూసాగర్, మెరీబర్టన్, ఎవాఅంబెలా డిల్టన్ పోటీలో పాల్గొన్నారు.

సూర్యకుమారి అందమైన ఆరంజి రంగు దీరయును, చెవులలో ముత్యాలుగల వెండిదుద్దుల ఆభరణములతో అలంకరించుకొని చిరునవ్వుతో రమ్యముగా వేదికమీదనడిచి ప్రేక్షకుల మనస్సును ఆకర్షించగలిగింది.

హేమమాలిని